జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 109 విశాఖపట్నం సోమవారం 03 జనవరి 2022 8 పేజీలు వెల : 5.00

# తెలుగు రాష్ట్రాల్లో కొత్త రచ్చ..

## ముందస్తు ప్రచారంపై అధికార పక్షాల ఫైర్..



అమరావతి జనవరి 02: తెలుగురాష్ట్రాల్లో ముందస్తు ఎన్నికలు రాబోతున్నాయా? అలాంటి సిట్యువేషన్ ఉంటే.. అధికార పార్టీ నేతల నుంచి అలాంటి సంకేతాలు రావాలి. కానీ విచిత్రంగా ప్రతిపక్ష నేతల నోటి వెంట ముందస్తు ముచ్చట వినిపిస్తోంది. ఎందుకిలా అన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఆంధ్రప్రదేశ్‌లో ముందస్తు ఎన్నికల ఊహాగానాలు మొదలయ్యాయి. సీఎం జగన్ ముందస్తు ఎన్నికలకు వెళ్తారని టీడీపీ అధినేత చంద్రబాబు అనుమానం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధమన్నారు. అయితే పొత్తులపై (మిగతా 2లో..)

# ఒమైక్రాన్ ఎఫెక్ట్.. పశ్చిమ బెంగాల్ మూత!



కోల్‌కతా: కరోనా నయా వేరియంట్ ఒమైక్రాన్ దేశంలో శరవేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో పలు రాష్ట్రాలు ఇప్పటికే ఆంక్షలు అమలు చేస్తున్నాయి. జనం పెద్ద ఎత్తున గుమికూడడం, సభలు, సమావేశాలకు అనుమతి నిరాకరిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలు నైట్ కర్ఫ్యూ కూడా అమలు చేస్తున్నాయి. ఈ విషయంలో పశ్చిమ బెంగాల్ మరో అడుగు ముందుకేసింది. దాదాపు లాక్‌డౌన్ తరహా ఆంక్షలను ప్రకటించింది. స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలు, స్పాలు, సెలూన్లు, బ్యూటీ పార్లర్లు, జూలు, వినోద పార్కులను నేటి నుంచి మూసివేస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి హెచ్‌కే ద్వివేదీ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు 50 శాతం సామర్థ్యంతో మాత్రమే కార్యకలాపాలు కొనసాగించాలని స్పష్టం చేశారు. పాలనా పరమైన సమావేశాలను వర్చువల్‌గా నిర్వహించుకోవాలని సూచించారు. ఒమైక్రాన్ అణచివేతకు ఈ స్థాయిలో ఆంక్షలు విధించిన రాష్ట్రం ప్రస్తుతానికి పశ్చిమ బెంగాల్ ఒకటే.




# స్పోర్ట్స్ యూనివర్శిటీకి ప్రధాని మోడీ శంకుస్థాపన..



ఢిల్లీ, జనవరి 02 (ప్రజాపాలన ప్రతినిధి) : మినీ సార్వత్రిక సమరాన్ని తలపిస్తున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై స్పెషల్ ఫోకస్ పెట్టింది బీజేపీ. తాజాగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. మీరట్‌లోని సర్ధనలో స్పోర్ట్స్ యూనివర్శిటీకి ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేశారు. అఖిలేష్ యాదవ్ ప్రభుత్వాన్ని ప్రధాని ప్రత్యేకంగా టార్గెట్ చేశారు. మేజర్ ధ్యాన్‌చంద్ స్పోర్ట్స్ యూనివర్శిటీకి శంకుస్థాపన చేసిన అనంతరం మోడీ మాట్లాడుతూ.. గతంలో నేరస్తులు మీరట్ పరిసర ప్రాంతాల్లో 'అక్రమ స్వాధీన' టోర్నీలు ఆడేవారని అన్నారు. నేరగాళ్ల భయంతో ప్రజలు పారిపోవాల్సిన పరిస్థితి ఏర్పడేదన్నారు. సాయంత్రం దాటినా అక్కాచెల్లెళ్లు, కూతుళ్లు ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి ఉండేదని.. అంతలా నేరస్థులు విధ్వంసం సృష్టించారన్నారు. గత ప్రభుత్వాలు వారితో టోర్నమెంట్‌లను ఆడుతూ బిజీగా ఉండేవారన్నారు. యోగి ప్రభుత్వం వచ్చాక ఈ నేరస్తులంతా ఇప్పుడు 'జైలు'లో ఆడుకుంటున్నారని సెటైర్లు సంధించారు. నేడు రాష్ట్రం నుంచి నేరగాళ్ల వలసలు మొదలయ్యాయని అన్నారు. ప్రజల్లో క్రీడల పట్ల గౌరవం కొరవడడంతో క్రీడాకారులు నిర్లక్ష్యానికి గురికావాల్సి వచ్చిందన్నారు. బానిసత్వంలో కూడా దేశ పతాకాన్ని రెపరెపలాడించిన హాకీని గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ప్రపంచంలోని (మిగతా 2లో..)



## విశాఖ ఆర్కే బీచ్‌లో విషాదం..

### గల్లంతైన నలుగురిలో ఇద్దరు మృతి

విశాఖ,జనవరి 02 (ప్రజాపాలన ప్రతినిధి) : ఆర్కే బీచ్‌లో విషాదం చోటు చేసుకుంది. సముద్రంలో నలుగురు గల్లంతయ్యారు. ఇద్దరి మృతదేహాలను గుర్తించారు. మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. మృతులు సునీత త్రిపాఠి(ఒడిషా), శివ(హైదరాబాద్)గా గుర్తించారు. సునీత త్రిపాఠి.. పిక్‌నిక్ కోసం ఒడిషా నుంచి వచ్చినట్లు గుర్తించారు. ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.

# ఆరోపణలన్నీ అవాస్తవాలే..

## హయగ్రీవ భూముల వివాదంపై క్లారిటీ ఇచ్చిన మంత్రి బొత్స..



అమరావతి : హయగ్రీవ భూముల విషయంలో నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రభుత్వం ఉపేక్షించదన్నారు మునిసిపల్ శాఖామంత్రి బొత్స సత్యనారాయణ. ఇందులో ప్రభుత్వ పెద్దల పాత్ర ఉన్నట్టు వచ్చిన ఆరోపణలు అవాస్తవమని స్పష్టం చేశారు. ఆదివారం నాడు విశాఖపట్నంలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బొత్స సత్యనారాయణ మాట్లాడారు. హయగ్రీవ భూముల విషయంలో జరుగుతున్న వివాదంపై క్లారిటీ ఇచ్చారు. ఇందులో ప్రభుత్వ పెద్దల పాత్ర ఏమాత్రం లేదని తేల్చి చెప్పారు. 2019 లో ఎంవివి సత్యనారాయణ హయగ్రీవ కు రూ.15 కోట్లు అప్పుగా ఇచ్చిన సమయానికి ఆయన ఎంపీ కూడా కాదన్నారు మంత్రి బొత్స. ఆ సమయానికి తమ ప్రభుత్వం అధికారంలో కూడా లేదన్నారు. హయగ్రీవ వివాదంలో తానేదో ప్రత్యేక సమావేశాలు పెట్టినట్లు వచ్చిన వార్తలు అవాస్తవమని అన్నారు. జీవీఎంసీ ప్రవేశపెట్టబోయే ఒక కార్యక్రమాన్ని చర్చించేందుకు కమిషనర్, స్మార్ట్ సిటీ చైర్మన్ జీవీ తో చర్చిస్తే దానిపై తప్పుడు కథనాలు సృష్టించారన్నారు మంత్రి బొత్స సత్యనారాయణ. ఇదే సమయంలో కాపుల సమావేశంపైనా ఆయన స్పందించారు. హైదరాబాద్‌లో జరిగింది కాపుల కీలక సమావేశం కాదని అన్నారు. కడుపుమంట ఉన్న వాళ్ళు సమావేశం పెట్టుకున్నంత మాత్రాన దానిని అంతగా పట్టించుకోనవసరం లేదంటూ వ్యాఖ్యానించారు. ఇక జిన్నా టవర్స్ వివాదంపైనా ఆయన తనదైన శైలిలో స్పందించారు. జిన్నా టవర్స్, కేజీహెచ్ పేరు మార్పు లాంటివి చీప్ ట్రిక్స్ అని కొట్టిపారేశారు. బీజేపీ కి వేరే అజెండా లేకనే వీటిపై రాజకీయం చేస్తున్నారన్నారు మంత్రి బొత్స.

# మరో వివాదానికి తెరలేపిన చైనా..

## ఘాటుగా స్పందించిన భారత్....

అరుణాచల్‌ప్రదేశ్, జనవరి 02: అరుణాచల్‌ప్రదేశ్ విషయంలో మరో వివాదాస్పద నిర్ణయం తీసుకుంది చైనా. దీనిపై ఘాటుగా స్పందించింది భారత్. ఇంతకు చైనా ఏం చేసింది? భారత్ ఎందుకు సీరియస్ అయ్యింది? ఈ కథనంలో తెలుసుకుందాం. వివరాల్లోకెళితే.. భారతదేశంలో అంతర్భాగంగా ఉన్న అరుణాచల ప్రదేశ్‌పై ఎప్పటినుంచో కన్నేసింది డ్రాగన్ దేశం. అరుణాచల్ ప్రదేశ్‌లోని పలు ప్రాంతాలను ఆక్రమించుకునే దుశ్చర్యలకు పాల్పడింది. చైనా వక్రబుద్ధికి ఎప్పటికప్పుడు ధీటుగా జవాబిచ్చిన భారత్, అటు అంతర్జాతీయ సమాజం ముందు డ్రాగన్ దేశాన్ని దోషింగా నిలబెట్టి ప్రయత్నాలు చేసింది. అయితే, తాజాగా మరో వివాదాస్పద నిర్ణయం తీసుకుంది చైనా. భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన 15 ప్రాంతాల పేర్లను మార్చింది చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ. వాటికి కొత్తగా చైనీస్ పేర్లను పెట్టింది. అరుణాచల్‌ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్‌లో భాగంగా పరిగణిస్తోన్న డ్రాగన్ దేశం, తాజాగా పేర్లను తమ అధికారిక పత్రాల్లో, మ్యాపులలో ఉపయోగించడానికి ప్లాన్ చేసింది. కొత్తగా అమల్లోకి వచ్చిన సరిహద్దు చట్టం కింద చైనా ఈ పేర్ల జాబితాను విడుదల చేసింది. ఈ చట్టం 2022 జనవరి 1న అమల్లోకి వచ్చింది. ఈ ఇష్యూపై సీరియస్ అయ్యింది భారత ప్రభుత్వం. చైనా చర్యను తీవ్రంగా ఖండించింది. అరుణాచల్‌ప్రదేశ్ ఎప్పుడూ భారత్‌లో అంతర్భాగంగానే ఉందని, ఇకముందు కూడా అలాగే ఉంటుందని స్పష్టం చేసింది మోదీ సర్కార్. కేవలం పేర్లు మార్చినంత మాత్రాన అబద్ధాలు



నిజమైపోవు అని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని ప్రాంతాల పేర్లను మార్చేందుకు చైనా ప్రయత్నించడం ఇది తొలిసారి కాదని చెప్పారు. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి. 2017 ఏప్రిల్‌లో కూడా చైనా ఇలాగే చేసిందని చెప్పారాయన.



బహుజన మాక్ అసెంబ్లీ లో పాల్గొనాలనే కొంతమంది బహుజన నాయకులు మినిస్టర్ గా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాలంటే ఏమేమి క్వాలిటీస్ అనేసి అడుగుతున్నారు.
మాక్ అసెంబ్లీ లో మంత్రిగా బిల్లు ప్రవేశపెట్టాలంటే ఈ దిగువ తెలిపిన విధంగా ఉండాలి .
1 ప్రజల సమస్యల మీద అవగాహన మరియు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి యొక్క ఆశయాలు మీద అవగాహన ఉండాలి.
2 .కనీసం 10 నుండి 20 మంది రిప్రజెంటేటివ్ ఎమ్మెల్యేలు గానీ, రిప్రజెంటేటివ్ ఎమ్మెల్యేలు గాని ,ప్రత్యేక నియోజక వర్గ ఎమ్మెల్యేలు గానీ ,మిమ్మల్ని సమర్థించే విధంగా ఉండాలి.
3 ఈ మాక్ అసెంబ్లీ సమావేశానికి సమావేశం విజయవంతంగా నడవటానికి మీయొక్క సహకారం అందించాలి.

**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**

## జై భీమ్

ఏపీ మాక్ అసెంబ్లీ లో "ప్రజా సమస్యల మీద మరియు బహుజనులకు ఏమిస్తే అభివృద్ధి చెందుతారు "
అనే విషయాలు మీద చర్చించటానికి ఆయా శాఖలకు రిప్రజెంటేటివ్ మినిస్టర్ గా పని చేయటానికి ఈ దిగువ తెలిపిన వారు ప్రస్తుతానికి అంగీకారం తెలియపరిచారు.
13. Sri .Yeragorla .Ramarao , Nandhigam, Krishna dt
ప్రతిపక్ష నాయకుడిగా
3 .కృత్తివెంటి వెంకట రామారావు విజయవాడ
మాక్ అసెంబ్లీ లో వివిధ మంత్రిత్వ శాఖలకు రిప్రజెంటేటివ్ మంత్రిగా లేక ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించడానికి ఇష్టమైనవారు తెలియపరచగలరు.

**శివ భాగ్య రావు బహుజన నేషనల్ కన్వీనర్**
**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో నిర్వహించే మాక్ అసెంబ్లీ కి రావాలంటే ఈ అప్లికేషన్ ను పూర్తి చేసి అంబేద్కర్ టీవీ ఛానల్ డైరెక్టర్స్ వరుసగా 94941 53247, 88866 56884కి పంపవలెను.



## స్నేహ గ్రూప్ విజయవాడ సభ్యులందరికీ శుభవార్త

మీ యొక్క గ్రూప్ Members / Office/friends / Relatives, etc డిస్కషన్స్ ని స్నేహ టీవీ ఆఫీస్ , (AC )opp.Buckingham peta post office, Near Raghavaiah park Vijayawada , లో షరతుల ప్రకారం get to gather పెట్టు కొనవచ్చును.


**వివరాలకు**
**నమ్మి అప్పారావు**
**94401 37451**
**పి. అప్పాజీ**
**90006 21111**
**శివ భాగ్య రావు బహుజన్**
**చైర్మన్ స్నేహ గ్రూప్**

## రాష్ట్రంలో దుర్మార్గపు పాలన: సోము వీర్రాజు



కొవ్వూరు: రాష్ట్రంలో దుర్మార్గపు పరిపాలన సాగుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగనన్న కాలనీల పేరుతో కడుతున్న ఇళ్లు మోదీ ప్రభుత్వం మంజూరు చేసినవేనని తెలిపారు. ఒక్కో అర్బన్ ప్రాంతాలలోనే 16 లక్షల ఇళ్లకు రూ. 35 వేల కోట్లు కేంద్రం ఇస్తుంటే, వాటిని జగన్ తన సొంత పథకాలుగా ప్రచారం చేసుకుంటున్నారని సోము వీర్రాజు తప్పుబట్టారు.

## పింఛన్లపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి: ధూళిపాళ్ల



గుంటూరు: పింఛన్లపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని టీడీపీ నేత ధూళిపాళ్ల నరేంద్ర డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజాకంటక పాలన సాగుతోందని విమర్శించారు. సీఎం జగన్ గుంటూరు జిల్లాలో పర్యటించడం వలన ప్రజలకు జరిగిన మేలేమీ లేదన్నారు. సమస్యల కేంద్రంగా ఉన్న జిల్లాను సీఎం అభివృద్ధి చేస్తారన్న ప్రజల ఆశ ఆడియాసగానే మిగిలిపోయిందన్నారు. రూ. 2,250 పింఛన్‌ను రూ. 250 పెంచి ప్రచార ఆర్భాటం చేశారన్నారు. ఎన్నికల సమయంలో రూ. 2వేల పింఛన్‌ను రూ. 3 వేలు చేస్తామని.. నేడు విడతల వారీగా అంటూ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి పర్యటనకు వస్తుంటే రెండు కిలోమీటర్ల మేర బారికేడ్లు ఏర్పాటు చేశారని విమర్శించారు. ఇండియా పాకిస్తాన్ మధ్యలో కూడా ఇంత ఎత్తున బారికేడ్లు ఉండవేమో అంటూ ధూళిపాళ్ల నరేంద్ర ఎద్దేవా చేశారు.

## మహిళా పోలీసు మరియూ మహిళా మిత్ర సభ్యులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న గన్నవరం పోలీసులు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి జనవరి 02: సమాజానికి మహిళా పోలీసుల సేవలు ఎంతో అవసరం ఏ సి పి ఈస్ట్ శ్రీ విజయ్ పాల్ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గన్నవరం పోలీస్ లు ఏర్పాటు చేసిన వేడుకలో స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులు మహిళా మిత్ర సభ్యులు అందరితో కలిసి విజయవాడ తూర్పు విభాగం ఏ సి పి శ్రీ విజయ పాల్ గారు పాల్గొన్నారు. ఈ వేడుకలో భాగంగా ఏసిపి గారు కేక్ కట్ చేసి, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించటానికి పోలీస్ వ్యవస్థ ఎంతో అవసరం అని వారికి వెన్నుముకగా మహిళా పోలీసులు పనిచేయాలని సూచించారు. మహిళా పోలీసుల సేవలు సమాజానికి ఎంతో అవసరం అని ప్రజలకు అత్యంత చేరువగా ప్రభుత్వ విధానాలను తీసుకువెళ్లే వ్యవస్థగా మహిళా పోలీసులు వ్యవహరించాలని, ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి, గ్రామాలలో జరిగే ఏటువంటి కార్యక్రమాలు అయినా మొట్టమొదటి సమాచారం వారే సేకరించి ఖచ్చితమైన వివరాలు పోలీస్ స్టేషన్కు తెలియపరచాలని తెలియజేశారు. కోవిడ్ నిబంధనలపై ఖచ్చితమైన అవగాహన ప్రజలకు కల్పించాలని అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి తగు సమాచారాన్ని తక్షణమే పోలీసువారికి తెలియజేయాలని శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ వారికి సహకరించాలని సూచించారు అదేవిధంగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన మహిళా పోలీసులను రికార్డుతో అభినందించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కోమకుల శివాజీ జి రమేష్ ఫ్రాన్సిస్ ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు బహుజన నాయకులను పరిచయం చేయాలి



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి జనవరి 02: విజయవాడ పిడబ్ల్యూడి గ్రౌండ్ లో ప్రారంభమైన 32వ బుక్ ఫెస్టివల్ కార్యక్రమంలో భాగంగా స్నేహ గ్రూప్ 144 వ స్టాలు సమనందు ఈరోజు ఒక ప్రత్యేకమైన సంఘటన జరిగినది .విజయవాడ రైల్వే ఉద్యోగి సి హెచ్ వెంకట దుర్గ నాగేష్ వారి సంతానం కుషాల్ నాలుగో తరగతి, శాన్విత మూడో తరగతి విద్యార్థులు స్నేహ గ్రూప్ స్టాల్ ను సందర్శించడం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే గౌతమ బుద్ధుని చిత్రపటాలను చూసి ఇవి ఎవరి ఫోటోలు అని ప్రశ్నించడం జరిగింది. వెంటనే స్టాల్ లో ఉన్నటువంటి పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ నమ్మి అప్పారావు స్పందించి ఆ ఫోటోలో ఉన్నటువంటి మహానుభావుల గురించి ప్రధానంగా మహాత్మ జ్యోతిరావు పూలే అంబేద్కర్





గౌతమ బుద్ధ వారి త్యాగాలను సమాజంలో వారు చేసినటువంటి సేవలను తెలియ చేయటం వలన వారి తండ్రి ఆ ఇద్దరు విద్యార్థులు కూడా చాలా సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తపరిచడం జరిగింది. ఈ సందర్భంగా పూలే అంబేద్కర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ మరి పాఠశాల లో ఉన్నటువంటి విద్యార్థులకు బహుజన నాయకులు బహుజన వాదాన్ని తీసుకువచ్చినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే గౌతమ బుద్ధుని గురించి ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాల ద్వారా తెలియజేయకపోవడం చాలా బాధాకరమని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆ మహానుభావులు యొక్క జీవిత చరిత్రలను వారు చేసిన సేవలను తెలియజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ టివి డైరెక్టర్ గుర్రజాల శ్రీనివాసరావు, పార్క్ సభ్యులు యర్రా సత్యనారాయణ, పి.అప్పాజీ తదితరులు పాల్గొనినారు.

## కార్యకర్తల కష్టసుఖాల్లో అండగా ఉంటాం: తెదేపా ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు



నర్సాపురం, జనవరి 2 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని 15వ వార్డులో తెదేపా బీసీసెల్ పట్టణ అధ్యక్షుడు పెండ్ర శ్రీను ఆధ్వర్యంలో మాజీ ఏఎంసి చైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ అధ్యక్షతన గౌరవసభ నిర్వహించారు . ఈ సభకు ముఖ్యఅతిథులుగా మాజీ శాసనమండలి చైర్మన్, పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఏ. షరీఫ్, నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ పొత్తూరి రామరాజులు పాల్గొని గౌరవసభ యొక్క ప్రాముఖ్యతను వార్డు ప్రజలకు తెలియజేసారు. ఈ సందర్భంగా 15వ వార్డులోని వివిధ పార్టీలకు చెందిన 32 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తెదేపా ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు మాట్లాడుతూ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు వచ్చిన కార్యకర్తలను వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే విధంగా తన సహకారం ఎల్లప్పుడు ఉంటుందని పార్టీలో చేరిన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ పాలూరి బాబ్జి, ఏఎంసీ మాజీ చైర్మన్ రాయుడు శ్రీరాములు, తెదేపా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, మండల అధ్యక్షులు ఉమామహేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు నక్కా ఆనంద్ బాబు, తిరుమాని ముత్యాలరాజు, మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, జోగి పండు ,పాలా రాంబాబు, వర్దనపు సుధాకర్, కొల్లాటి భోగరాజు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తిరుమాని శశిదేవి, పట్టణ మహిళా అధ్యక్షురాలు కొలచన పద్మ, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ముస్కుడి రవి, యూనిస్ బేగం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చల్లా పద్మావతి, బస్వాని నాగమణి, సన్ రైజ్ రమేష్, టిఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు తిరుమాని హేమంత్ వర్మ, బీసీసెల్ ప్రధాన కార్యదర్శి కొప్పాడి సత్యనారాయణ, టిఎన్టియుసి అధ్యక్షులు కొప్పాడి నరేష్, సంకు భాస్కర్ నాయుడు, మల్లాడి మూర్తి, ముత్యం నాని, గల్లా బాబ్జి, చల్లా రాజా, లక్ష్మణ్, కడిమి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు పండ్లు పంపిణీ



భీమవరం, జనవరి 2 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక చినఅమిరంలోని ఇమ్మానుయేలు అనాధ ఆశ్రమంలో చిన్నారులకు ఆదివారం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ మనుమడు గ్రంధి షణ్ముఖ శ్రీజస్విక్ స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఇమ్మానుయేలు మాట్లాడుతూ షణ్ముఖ శ్రీజస్విక్ చిన్న పిల్లవాడు అయినప్పటికీ పెద్ద మనసుతో చిన్నారులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ప్రజలకు ఏకష్టం వచ్చినా వారిని అన్నివిధాల ఆదుకునే దాతృత్వం కలిగిన శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ కుటుంబానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో కొత్త రచ్చ..

(మొదటిపేజీ తరువాయి)

మాత్రం నో కామెంట్ అంటూ దాటవేశారు.చంద్రబాబు ముందస్తు మాటకి వైసీపీ కౌంటర్ ఇచ్చింది. అంత సీన్నానే లేదన్నారు వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి. ఇక అంతకుముందు తెలంగాణలో ముందస్తు ఎన్నికలు వస్తాయని జోస్యం చెప్పారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా. గత ఎన్నికల్లో ఎలాగైతే సీఎం కేసీఆర్ ముందస్తుకి వెళ్లారో ఈ సారి అదే రిపీట్ అవుతుందని పార్టీ నేతలకు సూచించారు. ముందస్తు ఎన్నికలపై బీజేపీ మంత్రి జగదీష్ రెడ్డి ఘాటుగా స్పందించారు. ప్రజల్ని డైవర్ట్ చేసేందుకు ఎన్నికల స్టంట్ ఎత్తుకున్నారని విమర్శించారాయన. సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీలు ముందస్తు సిగ్నల్స్ ఇస్తుంటాయి. కానీ ఈసారి ప్రతిపక్ష పార్టీలే ముందస్తు నెత్తినేసుకుంటున్నాయి. మరి నిజంగానే వాళ్ల మాటలు నిజమవుతాయా అన్న చర్చ తెలుగురాష్ట్రాల్లో నడుస్తోంది.

## స్పోర్ట్స్ యూనివర్శిటీకి ప్రధాని మోడీ శంకుస్థాపన..

(మొదటిపేజీ తరువాయి)

హాకీ మైదానం నుండి టర్ఫ్‌కు తరలించబడింది. హాకీ మాత్రమే కాదు ఇతర క్రీడలు కూడా అవినీతి, బంధుప్రీతితో ప్రభావితమయ్యాయి. 2014 తర్వాత ఆటగాళ్లకు వనరులు, అంతర్జాతీయ శిక్షణ, విదేశీ గుర్తింపు, ఎంపికలో పారదర్శకత అనే నాలుగు ఆయుధాలు ఇవ్వబడ్డాయి.మీరట్ దేశంలోని మరో గొప్ప బిడ్డ మేజర్ ధ్యాన్ చంద్‌కు జన్మస్థలం అని ప్రధాని అన్నారు. కొన్ని నెలల క్రితం కేంద్ర ప్రభుత్వం దేశంలోనే అతిపెద్ద క్రీడా అవార్డుకు దద్దా పేరు పెట్టింది. నేడు మీరట్‌లోని ఈ క్రీడా విశ్వవిద్యాలయం మేజర్ ధ్యాన్ చంద్ జీకి అంకితం చేయబడింది.ఖేలో ఇండియా నుంచి.. అంతర్జాతీయ స్థాయి పెద్దలు చూపిన బాటలో నడవాలని ఇంతకు ముందు చెప్పారని ఇప్పుడు యువత చూపిన బాటలో ప్రపంచమంతా నడవాల్సిన సమయం వచ్చిందన్నారు ప్రధాని మోడీ. మీరట్‌లో జరగబోయే రెజ్లింగ్ గొడవల గురించి కూడా ప్రధాని ప్రస్తావించారు. ఈ యూనివర్సిటీకి హాకీ మాంత్రికుడిగా ప్రసిద్ధి చెందిన మేజర్ ధ్యాన్ చంద్ పేరు పెట్టారు. 700 కోట్లతో దాదాపు 92 ఎకరాల స్థలంలో ఈ యూనివర్సిటీని నిర్మించనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రధాని మోడీ రోడ్డు మార్గంలో మీరట్ చేరుకున్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ శంకుస్థాపనకు ముందు మీరట్‌లోని కాళీ పల్టాన్ ఆలయంలో ప్రధాన మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మీరట్‌లోని అమరవీరుల స్మారకం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు.

## రాజ్యాంగ ప్రదాత అంబేద్కర్ ను అవమానించొద్దు...



తిరువతి(ప్రజాపాలన ప్రతినిధి): రాజ్యాంగాన్ని రచించి కోట్లాది భారత ప్రజలకు ఆరాధ్యుడై,ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని గత నాలుగైదు సంవత్సరాలుగా ప్రతిష్టించడానికి ప్రయత్నించి ,పదిహేను రోజుల క్రితం విగ్రహ ప్రతిష్టాపన చేస్తే ప్రతిగా ఒక స్థానిక అగ్రకుల నాయకుడిగా చెప్పుకుంటున్న వ్యక్తి విగ్రహాన్ని పెట్టడమే కాకుండా అంబేద్కర్ విగ్రహం దిమ్మెను కూల్చే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఆంధ్రప్రదేశ్ ఎస్ సి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పరమశివం.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం పక్కన ఒక మారుమూల కుగ్రామంలో ఒక వంద కుటుంబాలు అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించడానికి ప్రయత్నిస్తే అడ్డుకోవడమే కాకుండా ఒక అగ్రకుల నాయకుడి విగ్రహాన్ని ప్రతిగా పెట్టారని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో నిరసన చేపట్టగా పోలీసులు అగ్రకులస్తులకు మద్దతు పలకడమే కాకుండా శాంతి యుతంగా నిరసన చేస్తున్న తమపై దాడి చేశారన్నారు.ఈ దాడిలో పలువురు మహిళలు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. తక్షణమే అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన అగ్రకుల నాయకుడితో పాటు వారికి వత్తాసు పలుకుతున్న పోలీసు అధికారులను శిక్షించి అంబేద్కర్ విగ్రహం దిమ్మెను మరమ్మత్తు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## నేర నియంత్రణకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి: ఎస్పీ విజయరావు



కావలి,జనవరి 2 ప్రజాపాలన ప్రతినిధి : నేర నియంత్రణకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎస్పీ విజయరావు పేర్కొన్నారు. ఆదివారం ఎస్పీ విజయరావు గుంటూరు కు వెళుతూ కావలి రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. గ్రామ మహిళా పోలీసులతో చర్చించారు. గ్రామాలలో గల పాఠశాలలో గల విద్యార్థినిలు, ఉపాధ్యాయుల ప్రతి ఒక్కరూ దిశ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని దీనిపై అవగాహన కల్పించాలని తెలియజేశారు. గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే వారివారి పరిధిలో గల పోలీస్ స్టేషన్లకు తెలియ చేయాలని చెప్పారు. ఎస్పీ తోపాటు రూరల్ సిఐ పాల్గొన్నారు.

## వైసీపీ నేతలు అచ్చోసిన ఆంబోతుల్లా రెచ్చిపోతున్నారు: లోకేష్

అమరావతి: వైసీపీ నేతలపై టీడీపీ నేత నారా లోకేష్ ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నేతలు అచ్చోసిన ఆంబోతుల్లా రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. దోపిడీలు, దందాలు, దాడులతో ప్రజలపై తెగబడటమే కాకుండా.. ఇప్పుడు ఏకంగా మహనీయుల విగ్రహాలు పగలగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా దుర్గిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని వైసీపీ నేత కోటేశ్వరరావు ధ్వంసం చేయడాన్ని ఖండిస్తున్నామని ప్రకటించారు. కోటేశ్వరరావుపై కఠిన చర్యలు తీసుకోవాలని నారా లోకేష్ డిమాండ్ చేశారు.

## డెంగీతో బాలిక మృతి... భయాందోళనలో ప్రజలు

చిలకలూరిపేట :(ప్రజాపాలన)పట్టణంలోని పోలిరెడ్డి పాలెం సమీపంలోని



నల్లకుంట ప్రాంతానికి చెందిన ఓ బాలిక డెంగీతో మృతి చెందింది. వివరాలిలావున్నాయి. గూడూరి వెంకటేశ్వర్లు, అనూష దంపతుల చిన్న కుమార్తె గూడూరి లక్ష్మీ సాయి ప్రసన్న కుమారి (లక్కీ) (8), పెద్ద కుమార్తె తేజస్వినిలు జ్వరంతో బాధపడుతుండటంతో రెండు రోజుల క్రితం చిలకలూరిపేట పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. ఇద్దరికీ డెంగీ సోకినట్లు వైద్యులు పరీక్షల్లో గుర్తించారని బంధువులు తెలిపారు. ఆదివారం లక్కీ సాయి ప్రసన్నకుమారి పరిస్థితి విషమించి మృతి చెందింది. డెంగీతో బాలిక మృతి చెందటంతో నల్లకుంట ప్రాంతంలో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కి కృతజ్ఞతలు తెలియజేసిన మద్దిబోయిన శివ



చిలకలూరిపేట:(ప్రజాపాలన)తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్నికైన మద్దిబోయిన శివ నియామకం పట్ల చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. మద్దిబోయిన శివని, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు శాలువాతో, పూలమాలలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మద్దిబోయిన శివ మాట్లాడుతూ, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శిగా తన ఎంపికకు సహకరించిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శిగా తనపై నమ్మకం ఉంచి, ఇచ్చిన బాధ్యతను అంకితభావంతో నిర్వహించి పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు. పేదల అభ్యున్నతికి టిడిపి ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు.ఇదే స్ఫూర్తితో ప్రజా సమస్యలపై కూడా నిరంతరం పోరాటం చేస్తూ,టిడిపి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కి, రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడుకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్ ఖాన్, మద్దిబోయిన వెంకటేష్ మిత్ర బృందం, పార్టీ నాయకులు, మద్దిబోయిన శివకి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## వైయస్సార్ పెంక్షన్ అవ్వాతాతలకు వరం

### 28 వార్డ్ ఇన్ చార్జీ కోటా వెంకట్



కావలి జనవరి 2 (ప్రజాపాలన ప్రతినిధి : వైయస్సార్ పెంక్షన్ అవ్వాతాతలకు వరంగా ఉందని 28 వ వార్డు ఇంచార్జ్ కోటా వెంకట్ తెలిపారు..ఆదివారం 28 వ వార్డు లో శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మన్నెమాల సుకుమార్ రెడ్డి సూచనలు మేరకు వైయస్సార్ పెంక్షన్ కానుక పంపిణీ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రి ని మించిన తనయుడిని అన్నారు. జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో అవ్వ తాత ల ఇబ్బందులను తీర్చేందుకు 2250 పెంక్షన్ 2500కు పెంచారన్నారు..గత టిడిపి పాలకుల అందరూ పెన్షన్ లను ఎలా తగ్గించాలని ఆలోచనలో ఉండేవారిని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏ రాజకీయ పార్టీ అని కూడా చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి కులవివక్షత , పార్టీలకు అతీతంగా పెంక్షన్ లను అందించడమే జగనన్న లక్ష్యం అని అన్నారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి సేవా సొసైటీ ఆధ్వర్యంలో గౌరవ సన్మానం



కడప ,ప్రజాపాలన ప్రతినిధి : ఉన్నంతలో ప్రతి ఒక్కరు పేదలకు సహాయం చేస్తే దాని ప్రతిఫలాలు తప్పక వస్తాయని, శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మాదగడం ప్రసాద్ అన్నారు.సంస్థకు సహకరించిన వారందరి సేవలు గుర్తించి వారిని అభినందించి,శాలువాతో పూలమాలతో జ్ఞాపికతో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పేదలకు మనం ఏదైనా సహాయం చేస్తే, వారు దానికి సంతృప్తి చెంది అందమైన చిరునవ్వు ద్వారా తిరిగి మనకు రిటన్ గిఫ్ట్ ఇస్తారని, అంతకు మించిన సంతోషం మరెక్కడా దొరకదాని ఆయన అన్నారు.ఆవిధంగా సేవలు చేసిన వారిని గుర్తించి వారిని సన్మానించడం వారిలో రెట్టింపు ఉత్సాహంతో ముందుకు వస్తారని ఆయన అన్నారు.సొసైటీలో తన సేవకు తగిన గుర్తింపు లేక ఎంతోమంది అసహనంతో ఉన్నారని, అలా అసహనానికి కారణం వారిని గుర్తించి అభినందించిక పోవడమే అని ఆయన తెలిపారు.పేద వారికి సహాయం చేయుటకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని ఆయన కోరారు.కార్యక్రమంలో కార్యదర్శి మద్దూరి మోహన్, సభ్యులు మనోహర్, అనిల్, లింగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నవతరంపార్టీ పతాక ఆవిష్కరణ,అన్నదానం నిర్వహించిన జాతీయ అధ్యక్షులు రావుసుబ్రహ్మణ్యం



చిలకలూరిపేట:( ప్రజా పాలన)నిరుపేదలకు అన్నదానకార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని నవతరంపార్టీ జాతీయ అధ్యక్షుడు రావుసుబ్రహ్మణ్యం అన్నారు. చిలకలూరిపేటలో రైతుబజార్ రోడ్డులో నవతరంపార్టీ10వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ పతాకాన్ని రావుసుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు. దశాబ్ద కాలమంతా పేదలకు అండగా నిలిచిన విషయం గుర్తుచేశారు. నూతన సంవత్సరం వేడుకలు సందర్భంగా రావుసుబ్రహ్మణ్యంను నవతరంపార్టీ నేతలు,శ్రేయోభిలాషులు కలసి పూలమాలలు,బొకేలతో శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నవతరంపార్టీ నేతలు వి.గణేష్ కుమార్,పోకూరి కవిత,డాక్టర్ గోదా రమేష్ కుమార్,అరవపల్లి శ్రీనివాసరావు,బత్తుల అనిల్,వి సాయి,ఎం విజయరాజు,సూర్యదేవర భువన్,అరుణ కుమారి తదితరులు హాజరయ్యారు. శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులలో చెవి ముక్కు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ నల్లమోతు మురళీ చంద్,తెలుగుదేశం పార్టీ నేత మాజీ కౌన్సిలర్ మారుబోయిన శ్రీనివాసరావు, వైస్సార్సీపి నేత మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతా సాంబయ్య,వైస్సార్సీపి జిల్లానేత షేక్ ఖాజా,సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు వంజా ముత్యయ్య,సాతులూరి బసవయ్య, గిరిజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు బి శ్రీను నాయక్, ఎస్ ఎస్ కేబుల్ ఎండి కాకుమాను వెంకట్,సాతులూరి కోటేశ్వరరావు(బెంజి),వ్యాపారవేత్త నిశంకరరావు పిచ్చయ్య, శంకర్,జర్నలిస్ట్ సంఘాల నేతలు పిట్టల శ్రీనివాసరావు,కొండెబోయిన పూర్ణచంద్రరావు,బత్తుల శివ,బత్తుల చిన్న అనిల్,బంధంనేని కోటేశ్వరరావు,పద్మశాలి సంఘం జిల్లా నేత బంగారు బాబు తదితరులున్నారు.

## పూసపాటి బాలాజి కి సావిత్రి భాయి పూలే 2022 అవార్డు



చిలకలూరిపేట:(ప్రజాపాలన)పట్టణ ములోని శ్రీ దత్త సాయి అన్నదాన సమాజము, జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి కి మహిళ జ్యోతి,ఆదర్శ మహిళ శిరోమణి సావిత్రి భాయ్ పూలే 2022 అవార్డును నూతన ఆంగ్ల సంవత్సరం జనవరి1 వ తేదీన రాత్రి హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్ లో ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ వి న్ ర్ చారిటబుల్ ట్రస్ట్ వల్లమ్ నవీన్ గారి అధ్వర్యములో జరిగిన సభలో మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ ,మాజీ పార్లమెంట్ సభ్యులు,కేంద్రమంత్రి తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి సముద్రాల వేణుగోపాల చారి చేతులమీదుగా అవార్డు ను బాలాజి కి అందజేశారు.ఈ కార్యక్రమంలో రెండు రాష్ట్రాలకు చెందిన 25 మంది స్వచ్ఛంద సంఘసేవకులను,ఎంపిక చేసి వారికి అవార్డ్ ను అందజేశారు.గత 11 సంవత్సరం లు గా అనేక ఆధ్యాత్మిక సామాజిక సేవ కార్య క్రమాలు నిరావ హిస్తూ ఎంతో విద్యార్థుల కు చదుకోవడానికి ఆర్థిక సహకారం అందించడం,పేదలకు అన్నదాన కార్యక్రమం నిరవహించడం,గత రెండు కోవిడ్ సమయములో పేదలకు 3 నెలల పాటు ప్రతి నిత్యం అన్నము ప్యాకెట్లు అందించడం,మాస్క్ లు, అందించడం మొదలుగా సేవ కార్య క్రమాలను గుర్తించి ఈ అవార్డ్ ను అందజేశారు,బాలాజి మాట్లాడుతూ నూతన సంవత్సరం మొదటి రోజున ఈ అవార్డ్ తీసుకోవడం చాలా సంతోషమని అని,ఇదంతా బాబా దయ,చిలకలూరిపేట పేట పట్టణ ప్రజల,దాతల సహకారంతో,సేవ క్రమాలు నిరవహించి అవార్డు లు అందుకుంటున్నామనితెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు గా విశ్రాంత డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ సుంకర సత్యనారాయణ,తాళ్లూరి సువర్ణకుమారి,,జేడీ ఫౌండేషన్ కావలి కన్వీనర్ అరుణ, ప్రముఖ కవి రంగిశెట్టి రమేష్, తదితర సంఘసేవకులు పాల్గొన్నారు.

## ఆడిటర్ అన్నదాత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట: (ప్రజాపాలన)అపార్ట్ మెంట్ పై నుంచి దూకి ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం చిలకలూరిపేటలో చోటుచేసుకుంది. చిలకలూరిపేట పట్టణం లోని రైతు బజార్ ఎదురుగా ఉన్న అపార్ట్ మెంట్ లో ఈ ఘటన జరిగింది. ఆమె వయస్సు సుమారు 30 సంవత్సరాలు ఉంటుంది. ఆత్మహత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సివుంది. సమాచారం అందుకున్న చిలకలూరిపేట అర్బన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. సంఘటన తెలుసుకున్న వెంటనే మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆస్పత్రికి వెళ్ళి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## ముస్లింలు, వైకాపాను నమ్మి ఓటు వేసిన పాపానికి వెన్నుపోటు పొడిచింది జగన్ సర్కార్: రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా

చిలకలూరిపేట(ప్రజాపాలన)"మదరసా అరబియా దారుల్ అమాన్ ను



రక్షించండి.. అవినీతి అధికారులను శిక్షించండి" అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ ఆధ్వర్యంలో నంద్యాలలో తలపెట్టిన రిలే నిరాహార దీక్షా 11వ రోజు చేపట్టడం జరిగింది. నరసరావుపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వి.ఎస్. ఆంజనేయులు, టీడీపీ గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ నజీర్ అహ్మద్, చిలకలూరిపేట నియోజకవర్గం నుండి రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా, ముస్లిం మైనార్టీ సోదరులు అమీర్ అహ్మద్, హిందూపురం పార్లమెంటరీ తెలుగు యువత కార్యదర్శి షర్ఫుదీన్, చిలకలూరిపేట పట్టణంలోని 14వ వార్డు సెక్రెటరీ షేక్ ఖాదీ సైదా, పలుపలు గ్రామ మైనార్టీ సోదరులు ఈ దీక్షలకు మద్దతు తెలపడానికి నంద్యాల బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా వినుకొండలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా మాట్లాడుతూ, వై.ఎస్.ఆర్.సి.పి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ముస్లిం మైనార్టీ వర్గాల ప్రయోజనాలను దెబ్బతీస్తూ పాలన సాగిస్తున్నారు. వైకాపా అధికారం చేపట్టిన నుండి రాష్ట్రంలో మైనారిటీలపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వైకాపాని నమ్మి ఓట్లేసిన మైనార్టీలకు తీరని ద్రోహం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అధికార పార్టీ నాయకులు కక్ష సాధింపు చర్యలు, మదరసాలపై జరిపే దాడులు ఆపాలి. రాష్ట్రంలోని వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షించాలి. కర్నూలు జిల్లాలో వక్ఫ్ బోర్డు ఆస్తులను రక్షించలేని అవినీతి అధికారి డిఎండబ్ల్యూహెచ్ఓ మహబూబ్ బాషా ఆస్తులపై దర్యాప్తు జరిపి ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు.

## టూ టౌన్ ఎస్ఐ రబ్బాని ఖాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు మీరయ్య



నరసరావుపేట. ప్రజాపాలన :టూ టౌన్ ఎస్ ఐ రబ్బానీ ఖాన్ కి శుభాకాంక్షలు తెలిపిన గుంటూరు జిల్లా ఎమ్మార్పీఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా అధ్యక్షులు మీరయ్య మాదిగ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ, టూ టౌన్ ఎస్ ఐ కు శుభాకాంక్షలు తెలిపారు .

## క్రికెట్ బ్యాట్ చేతపట్టిన మంత్రి శ్రీరంగనాథ్ రాజు సంక్రాంతి వేళ కవిటంలో క్రికెట్ పోటీలు



పోడూరు (కవిటం),ప్రజాపాలన : సంక్రాంతి పండుగ వేళ యువత చెడు వ్యసనాలపై దృష్టి మరల్చకుండా గ్రామీణ క్రీడలను నిర్వహించడం అభినంద నీయమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు పేర్కొన్నారు.ఆదివారం సంక్రాంతి సందర్భంగా పోడూరు మండలం కవిటం గ్రామంలో నిర్వహిస్తున్న కె.వి రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ కి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ, యువత లో క్రీడా స్ఫూర్తిని నింపి, సన్మార్గంలో నడిచేందుకు గ్రామీణ క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. గత కొన్ని సంవత్సరాలు గా ఇటువంటి క్రీడలను నిర్వహించేందుకు ముందుకు వచ్చిన మణికంఠ రెడ్డిని అభినందిస్తున్నామన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజం, వారిలో మనోధైర్యాన్ని, పోటీతత్వం పెంచేవే క్రీడలన్నారు. గతంలో గ్రామీణ క్రీడలంటే గూటీబిళ్ళ, పెంకులు, తదితర ఆటలు ఆడేవారమని, ప్రస్తుతం క్రికెట్ ఆట ను ఎక్కువ మంది ఆడుతున్నారని శ్రీరంగనాథ్ రాజు తెలిపారు. యువత ఆసక్తిని గమనించి, క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి 43 బృందాలు 02-01-2022 ఆదివారం నుండి 11-01-2022 మంగళవారం వరకు 10 రోజులు పాటు జరిగే పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా యువత చెడు వ్యసనాలు, జూదాలు, పందేల జోలికి వెళ్లకుండా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొన్న యువత సన్మార్గంలో నడిచి, దేనినైనా మనోధైర్యం తో ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి గుంటూరి పెద్దిరాజు, ఎంపిపి సుబ్బిత సుమంగళి, డీఎస్పీ డి.వీరంజనేయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువత, క్రికెట్ టీమ్స్ పాల్గొన్నారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 03, జనవరి 2022


## అడుగులేద్దాం... ఆశే ఊపిరిగా

తుది మొదలు లేని నిరంతర ప్రవాహమైన కాలం అగణితం. కానీ, మానవ జిజ్ఞాస, ప్రయత్నం దేన్నీ ఊరకే వదలదు! అందుకే, ఊహా విభజన రేఖలు గీసి... సెకండ్లని, నిమిషాలని, రోజులని, వారాలని, నెలలని, సంవత్సరాలని కాలానికి కొలతలు వేస్తాడు. యుగాల పరిణామాలకు మౌన సాక్షీభూతమైన కాలాన్ని తానేదో ఒడిసిపట్టినట్టు మనిషి భ్రమిస్తాడు. ఓ యేడు సుఖం, సంతోషం ఎక్కువైతే ఆనందిస్తాడు, కష్టం, బాధ అధికమైతే దుఃఖించి, శపిస్తాడు. కాలపు తునకలన్నీ మనిషి గీసుకున్న ఊహా రేఖలని గ్రహించడు. అదే విభజన గడుల సంధి కాలంలో నిలుచున్న మనం పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్పి కొత్త సంవత్సరానికి స్వాగతమంటున్నాం. సరే, అందులో తప్పేమీ లేదు. మంచి చెడుల గతాన్ని వదిలి, ఆశాజనక భవిష్యత్తులోకి అడుగిడే ప్రతి మలుపులో మనకో బుల్లి సమీక్ష, సత్సంకల్పం ఉండాలి.అలా ఉంటేనే ఒకింత జాగ్రత్తగా, కాస్త పద్ధతిగా, కొంచెం వ్యూహాత్మకంగా.... వీటన్నింటికీ మించి ఆనందంగాఆహ్లాదంగా ముందుకు సాగే ఆస్కారం ఉంటుంది. గడచిన ఏడాదిలో ఏమేమి అనుకొని ఏమేర సాధించాం? ఇంకేమి మిగిలాయి? అని ఆత్మావలోకనంతో సమీక్షించుకుంటే నష్టమేమీ లేదు. ఆశల అల్లికతో భవిష్యత్ ప్రణాళికా రచన నేరమేమి కాదు. అది ప్రతి 365 రోజులకొకమారు అయితే తప్పేంటి అన్నది హేతుబద్ధ యోచనే! 2021కి వీడ్కోలు చెబుతూ 2022 లోకి అడుగిడుతున్న శుభవేళ ఇది! కొత్త సంకల్పాలు తీసుకొని, వాటి సాధనకోసం పురోగమించాలి. దేశం యావత్తు ఓ ఆశావహ భావనతో భవితను చూస్తోంది. ప్రతి జనవరి ఒకటికీ చేసేది ఇదే అయినా.... మంచిచెడుల గడుల పరిధి ఒక్కోమారు భిన్నంగా ఉండొచ్చు. ఏదీ తెలిసి జరుగదు.అన్నీ అధిగమించి ముందుకు సాగడం మానవనైజం. మానవేతి హాసంలోనే పెద్ద మహమ్మారిగా చెబుతున్న కరోనా సృష్టించిన విలయానికి గడచిన రెండు సంవత్సరాలు దూదిపింజల్లా కొట్టుకుపోయాయి. ఎన్నెన్ని కుటుంబాల్లో అది తీరని విషాదం నింపిందో, మరెన్ని మానవ హృదయాలను భయంతో కల్లోలపరిచిందో లెక్కే లేదు. మూడో సంవత్సరం ముంగిట్లోకి వచ్చిన మనకు... కొంచెం కష్టం, కొంచెం ఇష్టం అనిపించే సమాచారం అందుతోంది. వైరస్ కొత్త వైవిధ్యమైన 'ఒమిక్రాన్' వేగం వల్ల, గతవారం (2229 డిసెంబరు) సగటున రోజూ 9 లక్షల కొత్త కేసులు ప్రపంచ వ్యాప్తంగా నమోదయ్యాయి. మరోవైపు చిగురుటాశ ఏమంటే, పలు పరివర్తనాల వల్ల కొత్త వైవిధ్యమై వచ్చిన ఒమిక్రాన్ అంతగా ప్రమాదకారి కాదూ అని! భయంకర 'మహమ్మారి' కాస్తా ఆయా కాలాల్లో తరచూ వచ్చే సాంక్రమిక అంటు వ్యాధిలా పలుచబారిందని శాస్త్ర, వైద్యవర్గం చెప్పడం ఉన్నంతలో ఊరటనిచ్చే పరిణామం.ప్రపంచంలో ఒక బలీయ ఆర్థిక, మార్కెట్ శక్తిగా ఎదుగుతున్న భారత్ వివిధ విభాగాల్లో సాధిస్తున్న ప్రగతి, తాజా లక్ష్యాలు కొంత ఆశావహ వాతావరణం కల్పిస్తున్నాయి. పలు రంగాల్లో విజయాల సరళి కొత్త ఆశలు రేపుతోంది. విపత్తులూ కొన్ని అవకాశాలు కల్పిస్తాయనడానికి కోవిడ్19 నిదర్శనం. టీకాల తయారీ నుంచి వైద్యారోగ్య వ్యవస్థల్ని బలోపేతం చేసుకోవడం వరకు స్వావలంబనకు అరుదైన అవకాశం లభించింది. ఆ దిశలో అడుగులు పడుతున్నాయి. స్వాతంత్రానంతరం దశాబ్దాల తరబడి నిర్లక్ష్యానికి గురైన వైద్యం, విద్య వంటి కీలకాంశాలను తగిన బడ్జెట్ కేటాయింపులతో, ప్రణాళికాబద్ధంగా తీసుకువెళితే మంచి ఫలితాలకు ఆస్కారం ఉంటుంది. వైద్యం విషయంలో సర్కార్లు ఇపుడైనా, కరోనా దెబ్బతో 'కాలికి తట్టుతగిలింది ఇక బట్టకట్టడం ఖాయం' అనుకోవాలి.కేరళ వంటి రాష్ట్రాల్లో గ్రామీణ వైద్యం, కొత్తగా ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో గ్రామసచివాలయ స్థాయి వరకు వైద్యారోగ్య వ్యవస్థ విస్తరిస్తూ భరోసా కల్పిస్తున్న తీరే ఇందుకు నిదర్శనం. విద్యకు సంబంధించి ఎన్నో లోపాలు, వైఫల్యాల్ని నేడు క్షీణించిన క్షేత్ర పరిస్థితులు అడుగడుగునా ఎత్తి చూపిస్తున్నాయి. ప్రాథమిక, సెంకడరీ విద్య నుంచి ఉన్నత, సాంకేతిక విద్య వరకు... తాజా జాతీయ నూతన విద్యా విధానంలో పొందుపరచిన అంశాలతో కొత్త ఆశలు పల్లవి స్తున్నాయి. ప్రభుత్వ రంగంలో అలవిమాలిన అలక్ష్యంతో, ప్రయివేటు రంగంలో ఫక్తు వ్యాపారమై కునారిల్లిన భారత విద్యారంగం పూర్వపు వైభవోజ్వల దశను పుణికి పుచ్చుకుంటుందని ఆశిద్దాం. ఏపీలో 'నాడునేడు'తో సర్కారు బడుల స్వరూప స్వభావాల్నే మారుస్తున్న తీరొక వేగుచుక్క! క్రీడా రంగంలో... ఇటీవలి టోక్యో ఒలింపిక్స్‌లో భారత్ సాధించిన ఏడు అథ్లెటిక్స్ పతకాలొక కొత్త ఆశారేఖ! క్రికెటొకటే క్రీడ కాదు, భారత్ కీర్తికిరీటాన్ని ధగధగలాడించే మట్టిలో మాణిక్యాలు ఆట ఆటలో ఉన్నాయని తేల్చి చెప్పే భవిష్యత్తు వైపు భారత యువతరం పరుగులు తీయాలి. ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా ఉన్న దేశం మనది. తగిన శిక్షణ, ఉద్యోగ, ఉపాధి, మేధోపరిణతి అవకాశాలు కల్పిస్తూ యువశక్తిని ఓ బలీయమైన మానవ వనరుగా తీర్చిదిద్దాలి. ప్రపంచం దృష్టి మనవైపు మళ్లేలా తగిన వ్యూహాలు, విధానాలు, కార్యాచరణ ఉంటే మనకిక తిరుగుండదు. ప్రపంచమంతా ఐటీ, కృత్రిమ మేధ, రోబోటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక పరిణామాలతో పురోగమిస్తున్న ఈ తరుణంలో విలువలు, నైతికత ప్రశ్నార్థకమౌతున్నాయి. గొప్ప సనాతన, ఆధ్యాత్మిక, చారిత్రక నేపథ్యం ఉన్న దేశంగా ఆధునిక శాస్త్రసాంకేతిక పురోగతిని మేళ విస్తూ ముందుకు వెళితే భారత్ ఒక ప్రపంచ చోదక శక్తిగా నిలిచే అవకాశాలు పుష్కలం. ఈ క్రమంలో 2022 ఓ గొప్ప మేలుమలుపు కావాలని మనమంతా ఆశిద్దాం. ఆశే మనిషికి దిక్సూచి!

# సానుకూల విజయాలతో సమరశీల గమనం

ఎద్దు బండితో కొలవకు కాలాన్ని ఎగరవోరు ఎద చీలుస్తూ అంటాడు శ్రీశ్రీ ఒకచోట. పదండి ముందుకు పదండి తోసుకు అన్న మహాకవి కలం నుంచి వచ్చిన ఈ మాటల్లో చాలా అర్థం వుంది. మందగించక ముందుకడుగెరు వెనకబడితే వెనకేనోరు అన్న గురజాడ మాటలకు గొప్ప కొనసాగింపు ఈ పిలుపు. కాలాన్ని మాయాజాలం అంటుంటారు, కాలగతి గురించి తత్వాలు పాడుతుంటారు. వాస్తవానికి కాలం ఒక ప్రమాణం. ప్రయాణం. కార్యాచరణే దానికి కొలమానం. అనంత ప్రకృతిలో జీవరాశిలో బ్రహ్మాండమైన పరిణామాలు కాల గతి లోనే కలిగాయి. అప్పుడు చైతన్యవంతంగా జోక్యం చేసుకోగల మానవ మేధస్సు శక్తియుక్తులు లేవు. ముందుకు సాగే కొద్దీ చారిత్రిక పరిణామాలూ సామాజిక రాజకీయ మలుపులలో సమిష్టి మానవ ప్రయత్నం కీలక పాత్ర వహిస్తున్నది. ఉద్యమాల నుంచి విప్లవాల వరకూ ఇందుకు ప్రతిబింబాలే. ఈ క్రమంలోనే కాలానికి ఒక గణన, పరిగణన ఏర్పడ్డాయి. సంవత్సరాలు దశాబ్దాలు అందులో కొండగుర్తులు. కాలం వెనక్కు నడవదు. తాత్కాలికమైన పరిణామాలు కష్టనష్టాలు ఎలా వున్నా మానవ గమనం కూడా దీర్ఘకాల దృష్టిలో వెనక్కు పోదు.

విఘాతాల మధ్యనే విజయాలు!

2020 తీవ్రమైన కరోనా, 2021లో రెండవ విడత చూసిన మానవాళి ఇప్పుడు అప్రమత్తత, ఆశ మేళవించి ఒమిక్రాన్‌ను ఎదుర్కోవడానికి సిద్ధమవుతున్నది. అలాగే రైతాంగ వ్యతిరేక శాసనాలను వెనక్కు కొట్టిన ప్రజా ఉద్యమం మిగిలిన వాళ్లను కూడా ఢకొనెడానికి సమాయత్తమవుతున్నది. ఎ.పి లో రాజధానికి సంబంధించిన వివాదాస్పద వికేంద్రీకరణ చట్టాన్ని ప్రభుత్వం వెనక్కు తీసుకుంది. తెలంగాణలో వరి కొనుగోలు పేరిట రాష్ట్ర ప్రభుత్వమే ఉద్యమం చేపట్టవలసిన స్థితి ఏర్పడింది. కేరళలో గత నాలుగున్నర దశాబ్దాల వరవడిని తిరగరాసి సిపిఎం నాయకత్వం లోని ఎల్‌డిఎఫ్ వరసగా రెండోసారి అధికారం లోకి వచ్చింది. కోవిడ్‌పై పోరాటంలో దేశానికి ఆదర్శం చూపింది. చిలీ వంటి చోట ఒకప్పుడు అమెరికా పనుపున అధ్యక్షుడు అలెండీని బలి తీసుకుని ఆయన ప్రభుత్వాన్ని కూలదోస్తే ఇప్పుడు ప్రతికూలతల మధ్య ప్రగతిశీల శక్తులు విజయం సాధించాయి. గతంలో ప్రతీప శక్తుల తాకిడికి గురైన లాటిన్ అమెరికా దేశాలలోనూ ఈ పరిణామం చూశాం. కోవిడ్ సాకుతో నిందా ప్రచారాలకు గురైన చైనా అనూహ్యమైన ఆర్థికాభివృద్ధితో ప్రపంచాన్ని అబ్బురపర్చడమే గాక ఆలోచనలోకి నెట్టింది. ఏ విధంగా చూసినా 2021 విశ్వాసాన్ని పెంచి భవిష్యత్తుపై ఆశ కలిగించి నిష్క్రమించింది. ఆత్మవిశ్వాసంతో 2022 మొదలైంది.

కోవిడ్‌కు వాక్సిన్ వైజ్ఞానిక విజయమైతే దానివల్ల దేశంలో ఉత్పన్నమైన విపత్కర పరిస్థితులకు తగిన చర్యలను కొంతైనా సాధించడం పోరాటం వల్లనే సాధ్యమైంది. బిజెపి మత రాజకీయాలు కార్పొరేటీకరణ ముప్పు గురించి వామపక్షాల హెచ్చరికలు నిజమని నిరూపిస్తూ గుంటూరులో జిన్నా టవర్, హైదరాబాద్ పేరు భాగ్యనగర్‌గా మార్పు వంటి కృత్రిమ కుటిల సమస్యలు రగిలించడం చాలా మంది కళ్లు తెరిపించింది. విశాఖ ఉక్కు అమ్మకం పాటతో సహా అన్నిటినీ ప్రైవేటీకరించే పథకాలు వివరణ అవసరం లేని ఉదాహరణలుగా ముందుకొచ్చాయి. ఇతర రంగాలను చూస్తే జై భీమ్ లాంటి చిత్రం న్యాయం సామాజిక న్యాయం కోసం పోరాడేవారికి ఉత్సాహమిచ్చింది. ఏడాది చివరలో కేంద్ర సాహిత్య అకాడమీ వారు ప్రజాస్వామిక భావాలుగల గోరటి వెంకన్నకు లభించడం గమనించదగ్గది. కులతత్వాల కుళ్లు రాజకీయాలపై సాధారణ ప్రజానీకానికి కూడా ఏవగింపు కలిగిందిగాని ఆ శక్తుల కుయుక్తులను ఇంకా ఓడించవలసే వుంది. మీడియా స్వేచ్ఛ భావప్రకటనా స్వాతంత్ర్యం కోసం ఉద్యమాలు పెరిగాయి. న్యాయ వ్యవస్థ కూడా ఒక మేరకు వీటిని గుర్తించక తప్పలేదు గాని జరగాల్సింది చాలా మిగిలే వుంది. రైతుల పోరాట విజయంతో కార్మికులు మరోసారి జాతీయ సమ్మెకు సిద్ధమవుతున్నారు. మూడు దశాబ్దాల సరళీకరణ విషమ ఫలితాలు కళ్ల ముందు కనిపిస్తున్నా మానిటైజేషన్ పేరిట అన్నిటినీ తెగనమ్మే విధానాలపై వారు సమరశంఖం పూరిస్తున్నారు. ఈ ఉద్యమ పథంలో మహిళా చైతన్యం ఒక ముఖ్య పాత్ర వహించిన సంగతి అంతా గుర్తిస్తున్నారు.

కీలక ఎన్నికల వరస

2017లో ఉత్తరప్రదేశ్‌లో బిజెపి ఘన విజయం సాధించిన సమయంలో కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా తమాషా అయిన వ్యాఖ్యానం చేశారు. మనం 2019ని మర్చిపోయి 2024కు సిద్ధం కావడం మెరుగు అని. అంటే ఆ విజయం మోడీని మరోసారి గెలిపిస్తుంది గనక ఆ తర్వాత ఘట్టానికి సిద్ధం కావాలన్నది ఆయన ఉద్దేశం. అంతకు ముందు మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ ఎన్నికలలో బిజెపి దెబ్బ తిన్నప్పటికీ వాటిని అధిగమించి యు.పి లో 403 స్థానాలకు 312 సీట్లు పొందడం బిజెపి తిరిగిరావడానికి ప్రధానంగా దోహదం చేసింది. వాస్తవానికి రెండవసారి గెలిచిన బిజెపి నేరుగా కాశ్మీర్ 370 పైనే దాడి చేయడం, ఆ రాష్ట్రాన్ని ముక్కలు చేయడం, కేంద్రపాలిత ప్రాంతంగా మార్చడం బట్టి చూస్తే ఫరూక్ అన్నదానికంటే కూడా వేగంగానూ తీవ్రంగానూ 2019 ప్రభావం పడింది. 2020-21 ముగిసి మళ్లీ వచ్చే ఫిబ్రవరిలో యు.పి ఎన్నికలు వచ్చేస్తున్నాయి. పంజాబ్, ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్ ఎన్నికలు కూడా వాయిదా వేయబోవడం లేదని ఎన్నికల సంఘం ప్రకటించింది. హైకోర్టులో ఒక న్యాయమూర్తి ఎన్నికల వాయిదా గురించి సూచనగా అన్న మాటల ఆధారంగా సాగిన ఊహాగానాలకు తెరపడింది. గత రెండు సార్లు యు.పి లో సాధించిన సీట్లే బిజెపిని గద్దెక్కించాయని గుర్తు చేసుకుంటే ఇప్పుడు కూడా ఆ ఫలితాలపై దృష్టి కేంద్రీకరించబడటాన్ని అర్థంచేసుకోవచ్చు. బిజెపి ఎన్నికల యంత్రాంగం అందుకు ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా నాయకత్వం సదా సిద్ధంగా వుంటాయి. ఇప్పటికే మోడీ అరడజను పైగా సభల్లో పాల్గని ప్రచారం మొదలెట్టేశారు. 2013లో యు.పి లోనే మకాం వేసి కులమత స్థానిక రాజకీయాంశాలను లోతుగా మధించిన అమిత్ షా ఎలాగైనా మరోసారి గెలవాలని ఎత్తులు జిత్తులు వేస్తూనే వున్నారు. ఇక్కడ గెలిస్తేనే అక్కడ (ఢిల్లీ) పల్లవి మొదలెట్టారు.

జమిలి కథలు వెనక్కు

ఒక విధంగా 2022 దేశ రాజకీయాల గమనం కీలకమైన యు.పి ఎన్నికలతో మొదలవుతుంది. అయోధ్యలో రామ మందిర నిర్మాణం నుంచి హరిద్వార్‌లో మత విద్వేష ప్రసంగాల వరకూ ఈ కోణంలోనే చూడవలసి వుంటుంది. అమరీందర్ సింగ్ రాజీనామా, బిజెపితో పొత్తు, కాంగ్రెస్ బలహీనతలు, ఆమాద్మీ పార్టీ ఆశల మధ్య జరిగే పంజాబ్ ఎన్నికలు కూడా కొంత ప్రభావం చూపిస్తాయి. మొదటి నుంచి తమతో వున్న అకాలీదళ్‌ను రైతు ఉద్యమం కారణంగా కోల్పోయిన బిజెపి మారిన పరిస్థితులలో అమరీందర్ సాయంతో గట్టెక్కితే ఎలాగైనా గెలవగలమని ప్రచారం మొదలెడుతుంది. కీలకమైన గుజరాత్, హిమాచల్ 2022 చివరలో ఎన్నికలకు వెళ్లవలసి వుంది. కాంగ్రెస్ కోలుకుంటున్న సూచనలు కనిపించని నేపథ్యంలో బెంగాల్ ముఖ్యమంత్రి తృణమూల్ కాంగ్రెస్ మమతా బెనర్జీ తానే ప్రత్యామ్నాయం కావాలని పడుతున్న హడావుడి పరిమితులేమిటో ఫలితాలు చెబుతాయి. మోడీ జమిలి ఎన్నికలకు వెళతారనీ, 2019లో ఏర్పడిన ప్రభుత్వాలకు రెండేళ్ల గడువు మాత్రమే వుందని పెద్ద ప్రచారమే నడిచింది. బిజెపి అంతటి దుస్సాహసాలు చేసే అవకాశం ఎంతమాత్రం లేదని స్పష్టమై పోయింది. తెలంగాణలో ముందస్తు ఊహాగానాలు నడుస్తున్నా అధికార టిఆర్ఎస్ కొట్టిపారేస్తున్నది. ఎ.పి లో ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి జగన్ జైలుకు వెళతారనీ, ముఖ్యమంత్రి మారతారనీ నడిచిన కథనాలు నిజం కాలేదుగాని ఇప్పటికీ కథలు ఆపడంలేదు. జగన్ కేసుల విచారణ తీరు గమనిస్తే 2022లో వాటి విచారణ పూర్తయ్యే అవకాశం దాదాపు కనిపించదు. కాకుంటే నాయకులు జైలుకు పోతారని బెదిరిస్తున్న బిజెపి పాచికలేమిటో తెలియదు.

సమగ్ర విధానంతో ముందుకు!

భాగ్యనగర్‌గా హైదరాబాద్ పేరు, కలాం పేరుతో గుంటూరు జిన్నా టవర్ వివాదాలుగా తేవడం తెలుగునాట బిజెపి అనర్థక వ్యూహాలకు అద్దం పడుతుంది. స్వార్థంతోనే ఇరు రాష్ట్రాల న్యాయమైన కోర్కెలను కూడా తొక్కి పడుతున్నది. మరీ ముఖ్యంగా ఏపికి ప్రత్యేక హోదా పోలవరం, లోటు భర్తీ వంటి వాటి ఊసే పెట్టుకోవడం లేదు. పైగా ఆలయాల పేరిట మతాల మాటున చిచ్చు రగిలించేందుకు విషపూరిత పథకాలు సిద్ధం చేస్తున్నది. టిడిపి, జనసేన కూడా బిజెపితో పోటీ పడినట్టు అదే భాషలో మట్లాడటం ఆందోళనకరం. అధికార వైసీపీ కూడా తనకూ హిందూత్వ అంటే అనుకూలమని చూపించుకోవడానికి తంటాలు పడుతున్నదే గాని బిజెపిని సూటిగా ఎదుర్కోవడం లేదు. కెసిఆర్ వరి కొనుగోలు నిరసనలు అంటూనే యాదాద్రికి మోడీ తదితరులను రావించడంలో రాజకీయ యుక్తి చూపిస్తున్నారు. మత సామరస్యానికి, లౌకిక వాదానికి పెట్టింది పేరైన తెలుగు ప్రజలు వీటిని ఆమోదించే ప్రసక్తి వుండదు. కాకపోతే ప్రాంతీయ పాలక పార్టీలు ఈ ప్రమాదం ప్రత్యక్షంగా ఎదుర్కోవడానికి సిద్ధం కాకపోవడం, పరోక్ష - ప్రత్యక్ష పొత్తులకు ఎత్తులకు సిద్ధం కావడం నష్టదాయకంగా మారుతున్నది. రాష్ట్రాల హక్కులపై వనరులపై సాగే దాడిని ఎదుర్కోకపోగా ఎ.పి లో టిడిపి, తెలంగాణలో కాంగ్రెస్ కేంద్రం సాయంతో రాష్ట్ర ప్రభుత్వంపై దాడి చేయించాలన్నట్టు మాట్లాడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక చర్యలపై పోరాడవలసిందే గాని ఆ పేరుతో కేంద్రం పెత్తనాన్ని ఆహ్వానించడం అనుమతించరానిది. సమస్యలపై సముచిత అవగాహనతో సమగ్ర సమతుల్య విధానాలతో సమరశీల సంకల్పంతో సాగిపోవడమే ఈ కాలసంధిలో కర్తవ్యం. నిరర్థక వివాదాలతో నిందా ప్రచారాలతో బూతు తగాదాలలో ముంచి తేల్చే అవాంఛనీయ ధోరణులకూ అదే సమాధానం. 2022 అలాంటి అర్థవంతమైన కార్యాచరణకూ ఐక్య పోరాటాలకూ దారి చూపాలని ఆశిద్దాం. వివిధ లోపాలను అధిగమించి చైతన్య దీపాలను వెలిగిద్దాం.

# తొలితరం మహిళా ఉద్యమకారిణి జ్ఞానజ్యోతి సావిత్రిబాయి ఫూలే


డాక్టర్ ముచ్చుకోట సురేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సైన్సు వేదిక


భారతదేశంలో ప్రముఖ సంఘ సంస్కర్తలలో సావిత్రీబాయి ఫూలే ఒకరు.ఆమె దేశంలో తొలి ఆదర్శ ఉపాధ్యాయిని. 18వ శతాబ్దంలో ఆనాటి బ్రిటిష్ పాలన, అవిద్య, అజ్ఞానం, మూఢనమ్మకాలు, సాంఘిక దురాచారాలు, సతీ సహగమనం, బాల్య వివాహాలు సావిత్రీబాయిని కదిలించాయి. స్త్రీలకు విద్యను దూరం చేసిన సమాజంలో, అక్షరాలు నేర్వలేని అజ్ఞానంలో జాతి యావత్తూ మూఢనమ్మకాలతో కునారిల్లుతున్న. అంధకార యుగంలో భారతావనిలో ఒక వేగుచుక్క మెరిసింది. ఆమె తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి. 1831 జనవరి 3 న మహారాష్ట్రలోని సతారా జిల్లా, నయాగావ్ గ్రామంలో లక్ష్మీబాయి, ఖండోజీలకు జన్మించింది. చిన్నతనం నుండే చురుకైన సావిత్రిబాయి. ఆటపాటల్లోనే గాక, వ్యవసాయంలో, పశుపోషణ తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండేది. చదువంటే చెప్పలేని మక్కువ. కానీ ఆనాడు బాలికలకు విద్య నిషేధం.తొమ్మిదేండ్ల ప్రాయంలోనే 12 ఏళ్ల జోతిబాఫూలే తో బాల్య వివాహం. కానీ వారిద్దరి సహచర్యం మానవజాతి వికాసానికి బాటలు వేసింది. జోతిబా సావిత్రిబాయిని ప్రోత్సహించి చదివించాడు. నాటి ఆధిపత్య, అనాగరిక సమాజం మహిళలకు విద్య నిషేధమన్న భావజాలాన్ని బద్దలు కొట్టి మరీ స్త్రీలకు విద్యనేర్పేందుకు సిద్దమైంది. దాని కోసం 1847-48 లో అహ్మదాబాద్ లో ఉపాధ్యాయ శిక్షణ పొందింది.1848 జనవరి 1వ తేదిన అణచివేయబడిన నిమ్నవర్గాల బాలికల కోసం పూనేలో బడి తెరచిన తొలి భారతనారి సావిత్రి బాయిపూలే. ఆమె బహుజనుల కోసం బడి తెరచేనాటికి ఆమె వయస్సు కేవలం 18 సంవత్సరాలు. ఆమె ప్రధానోపాధ్యా యినిగా 9 మంది పిల్లలతో బడి నడిపేది. ఈ పాఠశాల నడపటం ఉన్నత, అగ్రవ ర్ణాలకు నచ్చలేదు. దీంతో సావిత్రీ బాయిపై వేధింపులకు, భౌతికదాడులకు పూనుకు న్నారు. పాఠశాలకు నడిచే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్లు విసరడం, అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేశారు. బురదతో మలినమైన చీరను పాఠశాలకు వెళ్లిన తరువాత మార్చుకుని, మరల వచ్చే టప్పుడు బురద చీరను కట్టుకుని వచ్చేది. ఎవరైనా అడిగినప్పుడు ధైర్యంగా 'నా విధి,ని నేను నిర్వహిస్తున్నాను' అని చెప్పేది. కొన్ని సందర్భాలలో భౌతిక దాడులను పరుష పదజాలాన్ని ధైర్యంగా ఎదుర్కొంది. పట్టు వీడక వారు సాగించిన విద్యా ఉద్యమానికి తక్కువ కాలంలోనే సహకారం గుర్తింపు లభించాయి. ఒక ముస్లిం వ్యక్తి తన ఇంటిని బడికి కేటాయించాడు. కొంత మంది పుస్తకాలు సేకరించారు. మోరోవిఠల్, వాల్వేకర్, దియోరావ్ వంటి ప్రముఖులు పాఠశాల నిర్వహణకు సహకరించారు. 1851లో మరల పాఠశాల ప్రారంభించారు. బాలికల చదువు కోసం, విద్యాభివృద్ధి కోసం సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేసింది. ఈ కృషిని గుర్తించిన ఆనాటి ప్రభుత్వం 1851, నవంబర్ 16న విద్యాశాఖ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించింది. తన జీవితాన్ని త్యాగం చేసి విద్యాబోధనకు, బాలికలకు అంకితమైంది. సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం పెద్దలతో ఘర్షణ పడవలసివచ్చినా బెదరలేదు. వితంతువులకు శిరోముండనం చేయబోమంటూ క్షురకులను చైతన్యవంతులను చేసింది. అనాథ స్త్రీలకు, పిల్లలకు శరణాలయాలు, ఆశ్రమాలు ఏర్పాటు చేయించింది. ఫూలే దంపతులిద్దరూ కలసి మొత్తం 52 పాఠశాలలు నెలకొల్పారు. ఆనాడు బడి పెట్టడం అంటే, అదీ అణగారిన ప్రజల కోసం అంటే కత్తి మీద సామే. ఎన్నో దాడులు, అవమానాలు జరిగాయి. 1849 లో వీరిద్దరినీ గ్రామ బహిష్కరణ కూడా చేశారు. ఇవన్నీ ఆమెలో అసమానతలు రూపుమాపాలనే సంకల్పాన్ని మరింత దృఢం చేశాయి.స్త్రీలను చైతన్య పరచటం కోసం 1852 లో 'మహిళా మండల్' పేరుతో సంఘాన్ని స్థాపించింది. 1873 లో జోతిబాతో కలిసి 'సత్యశోధక సమాజాన్ని' నెలకొల్పి మూఢనమ్మకాల పై రాజీలేని పోరాటం చేసింది. ఈ నాడు అంటే దాదాపు 170 ఏళ్ల తర్వాత ఆడపిల్లలు విద్యలో రాణిస్తున్నారంటే ఆ తల్లి చేసిన పోరాటాలు, ఆమె చేసిన త్యాగలే కారణం సావిత్రిబాయిలా అన్యాయాన్ని ఎదిరించటానికి, సమాజాన్ని మార్చటానికి మనమెందుకు ప్రయత్నించకూడదు. ఆమె స్ఫూర్తిని నిలబెట్టే బాధ్యత కూడా మనదే



కదా! సత్యశోధక సమాజంలో మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి కులాంతర వితంతు వివాహాలు జరిపించింది. 1890లో భర్త జ్యోతిరావు ఫూలే మరణిస్తే అంత్యక్రియలు జరిపే సందర్భంలో బంధువులు, దత్తపుత్రులు ఘర్షణ పడుతుంటే తానే చితికి నిప్పు అంటించి అంత్యక్రియలు పూర్తి చేసింది. ఆమె తెగువకు యావత్ భారతదేశం దిగ్భ్రాంతి చెందింది. 1890వ దశకంలో ప్లేగు వ్యాధి బారినపడిన పిల్లల కోసం వైద్య శిబిరాలు నిర్వహించారు. దుర్భరమైన కరువు పరిస్థితుల్లో కూడా రోజుకు 2 వేల మంది పిల్లలకు భోజనాలు పెట్టించింది. 1897వ సంవత్స రం, మార్చి 10న ఒక పిల్లవాడికి సేవ చేస్తుండగా ఆమెకు ఆ వ్యాధే సోకి మరణించింది. క్రాంతి బాయిగా ప్రజలందరూ పిలుచుకునే సావిత్రీబాయి ఫూలే ఆధునిక భారతదేశ చరిత్రలో ధ్రువతారగా వెలుగొందుతూనే ఉంటుంది.

# జన్మభూమి కమిటీలు లేవు... దళారీలు లేరు..

## నేరుగా లబ్ధిదారుల చేతికే.. ఒకటో తారీకు ఉదయాన్నే పింఛన్లు

## శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి





నరసరావుపేట. ప్రజాపాలన : జన్మభూమి కమిటీలు లేవు లేదు దళారీలు లేరు నేరుగా పెన్షన్ దారులకు ఒకటో తారీకు ఉదయాన్నే పెన్షన్ ఇస్తున్నామని నరసరావుపేట శాసనసభ్యులు గోపి రెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలతో అవ్వా తాతలకు... అక్కా చెల్లెళ్ళకు ప్రేమతో... రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న "వైఎస్ఆర్ పింఛన్ కానుక" రూ. 2500/- పంపిణి కార్యక్రమం నరసరావుపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. పింఛన్ల పంపిణీ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో 271 మందికి కొత్త పింఛన్లు ఈ ఏడాది నుంచి ఇస్తున్నామని తెలిపారు. గత పాలకుల హయాంలో ఏం జరిగిందో.. ఎలా జరిగిందో ప్రజలంతా ఆలోచించాలి అన్నారు. వైఎస్సార్ అర్హులందరికీ రూ. 200 పించన్ ఇస్తే... టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 1000 ఇవ్వడానికి ముప్పుతిప్పలు పెట్టేవారని, జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను తిప్పుకునే వారని అన్నారు. 2019 లో టిడిపి అధికారంలోకి వస్తే రూ. 2 వేలు ఇస్తామని మాట ఇస్తే జగన్ గారు ఏకంగా రూ. 3 వేలు దశల వారీగా చేస్తానని మాట ఇచ్చి.. మేనిఫెస్టోలో పేట్టి.. అధికారంలోకి రాగానే తొలి సంతకం పించన్ల పెంపు మీద పెట్టిన మగాడు జగన్ అన్న అని కొనియాడారు. జన్మభూమి కమిటీల మాదిరి తమ వారైతెనో.. టిడిపి కండువా కప్పుకుంటేనో ఇప్పటి వ్యవస్థ లేదని, దళారీలతో పని లేకుండా.. నేరుగా వాలంటీర్ల ద్వారా పింఛన్లు ఇస్తున్నామన్నారు. క్యూ లో నిలబడే పని లేకుండా.. నేరుగా ఉదయాన్నే తలుపు తట్టి గుడ్ మార్నింగ్ చెప్పి పింఛన్లు ఇస్తున్న ఘనత జగన్ కే దక్కుతుంది అని అన్నారు. ఇవాళ కేవలం నరసరావుపేట పట్టణంలోనే 3,754 మందికి పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. 6 స్టెప్ వ్యాలిడేషన్ 688 మందిలో నేడు 489 మందిని పునరుద్ధరించాని వివరించారు. కులమతాలకు అతీతంగా నూటికి నూరుశాతం పించన్లు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పింఛన్ల విప్లవం తీసుకొచ్చిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ కే దక్కుతుంది అని అన్నారు. నియోజకవర్గంలో 6 వేల మందికి ఇళ్ల పట్టాలిచమన్నారు. 2 విడతలో దాదాపు 12 వందల మందికి పట్టలిస్తామని తెలిపారు. పట్టణ పరిధిలో 2200 మందికి టాప్ కనెక్షన్లు ఇచ్చామని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ చంద్రా రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి రమేష్, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఖజావలి మాస్టర్, మంగపతి రెడ్డి, యజ్రా, ఖాదర్ బాషా, ఎన్ కే ఆంజనేయులు, ఇంజినీర్ కమలాకర్ రెడ్డి, మాదిరెడ్డి నరసింహారెడ్డి, సానికోమ్ము కోటిరెడ్డి, తలారి నాని, అన్ని వార్డుల ఇంఛార్జిలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



## చరణ్ తేజ ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన ఫించన్ల పంపిణీ

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ఈ రోజు తూర్పు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ శ్రీ దేవినేని అవినాష్ ఆదేశాల మేరకు 18వ డివిజన్ కార్పొరేటర్ %ఽ% ఫ్లోర్ లీడర్ శ్రీ వెంకట సత్యనారాయణ సూచనల మేరకు కుమారుడు చరణ్ తేజ ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన ఫించన్ల తో పాటు పెంచిన ఫెన్షన్లను సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు, డివిజన్ నాయకులతో కలసి లబ్ధిదారులకు నేరుగా వారి ఇళ్ల వద్ద అందజేయడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం అవ్వా తాతలతో పాటు అన్ని వర్గాల పేదలకు వైయస్ఆర్ ఫించను కానుకను రూ 2250 నుంచి 2500 పెంచిన ఘనత ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కే దక్కుతుంది. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన: డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి



చందోలు (పిట్టలవానిపాలెం – ప్రజాపాలన) : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పేర్కొన్నారు. ప్రభుత్వం వైఎస్సార్ పెన్షన్ కానుక కింద రూ. 2250 నుంచి రూ. 2500 లకు పెంచిన పెన్షన్ లను ఆదివారం పిట్టలవానిపాలెం మండల పరిధిలోని చందోలు సచివాలయం–1 లో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పెన్షన్ల లతో వృధుల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇంత మొత్తంలో పెన్షన్ పెంచి ఇవ్వడం లేదని అన్నారు. కాని మన రాష్ట్రంలో పెన్షన్లను పెంచి ఇస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని కొనియాడారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర లో ప్రకటించిన నవరత్నాల హామీలను అమలు చేస్తున్నారని తెలిపారు. మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలతో పాటు ప్రజలకు ఇవ్వని హామీలను కూడా అమలు చేసి క్యాలెండర్ ప్రకారం సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. కులాలు, పార్టీలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించి పేదల పాలిట పెన్నిది అయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు షేక్ బాజీ, రహదారుల డైరెక్టర్ అహమ్మద్ హుస్సేన్, బాపట్ల ఏఎంసి ఉపాధ్యక్షులు లీలా శ్రీనివాస్ రెడ్డి, అల్లూరు సొసైటీ అధ్యక్షులు మండే విజయ్ కుమార్, మండల జెడ్పిటిసి గోవా తోటి సురేఖ విజయ్, గ్రామ సర్పంచ్ గౌరీ దేవీ విజయకుమారి మునీర్, ఈ ఓ పి ఆర్ డి పద్మజ, మండల అధికారులు, మండల వైయస్ఆర్ సీపీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాదరాసా పై దాడి దుర్మార్గం: నరసరావుపేట పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు జీవి ఆంజనేయులు




గుంటూరు. ప్రజాపాలన : మదరాసా పై దాడి దుర్మార్గం మని లిముస్లింలు, వైకాపాను నమ్మి ఓటు వేసిన పాపానికి వెన్నుపోటు పొడిచింది జగన్ సర్కార్ అని నరసరావుపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు జి.వి.ఆంజనేయులు అన్నారు. "మదరసా అరబియా దారుల్ అమన్ ను రక్షించండి.. అవినీతి అధికారులను శిక్షించండి" అనే నినాదంతో నంద్యాల పట్టణంలో మదరాస పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని గుంటూరు జిల్లా ఈస్ట్ ఇంచార్జి నజీర్ అహ్మద్ మరియు రాష్ట్ర టిడిపి కార్యదర్శి సమింఖాన్ అన్నారు. మదారాస ను నడుపుతున్న మౌలానా ముస్తఫా పై దాడి అమానుషమని, వైసీపీ అధికారంలోకి వచ్చాక ముస్లిం మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. మద్రసా మూసివేసి, ముస్లిం పిల్లలకు భోజనం లేకుండా వంటగదికి తాళాలు వేయించిన వైసిపి ప్రభుత్వ విధానాన్ని ఖండిస్తున్నామని నరసరావుపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనేయులు అన్నారు. రాష్ట్రంలో ముస్లింలపై దాడులు పెరిగాయని, రెండేళ్లలో వక్ఫ్ బోర్డు భూములు వైసిపి నాయకులు ఆక్రమించుకున్నారని విమర్శించారు. దౌర్జన్యంగా మూసివేసిన నంద్యాల పట్టణంలోని మదారాసను తిరిగి కొనసాగించి, వక్ఫ్ బోర్డు భూములను ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## అవ్వా తాతలకు 2500 పింఛన్

### పింఛన్‌ల పంపిణి కార్యక్రమంలో జడ్పీటీసీ షఫీ, కారంపూడి మండల నాయకులు



కారంపూడి... జనవరి02...ప్రజాపాలన... ప్రతినిధి :రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఇంటికి పెద్ద కొడుకుల వంరి ఆదుకుంటున్నారని కారంపూడి జడ్పీటీసీ షేక్. షఫీ. అన్నారు. పింఛన్ ల పంపిణి కార్యక్రమంలో వారు ముఖ్యఅతిధులుగా పాల్గొని పింఛన్ లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలోని అవ్వతాతలకు, అక్క చెల్లెమ్మాలకు నూతన సంవత్సర కనుక అందించారాని 2250 ఉన్న పింఛన్ ను పెంచి 2500 రూపాయలను అందించారాని వారు అన్నారు. సంక్షేమ పథకాల సృష్టికర్త ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాల మేరకు రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ అవ్వతాతల మొహాలలో చిరునవ్వు చూడాలన్నా ఉద్దేశంతో 250 రూపాయలను పెంచటం జరిగిందని వారు అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందని అలాగే మాచర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే పిఆర్కే నియోజకవర్గన్ని అభివృద్ధి చేసి ప్రజల మేప్పు పొందుతున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలన కే సంక్షేమ పథకాలు: కోన రఘుపతి



బాపట్ల ప్రజాపాలన బ్యూరో :బాపట్ల యం పి డి ఓ కార్యాలయంలో జరిగిన వైయస్ఆర్ పెన్షన్ కానుక రూ. 2,250 నుంచి రూ. 2,500కు పెంచిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నా ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి కోన రఘుపతిఈ సందర్భంగా శాసన సభ ఉపసభాపతి కోన రఘుపతి మాట్లాడుతూ.. వాలంటీర్ల ద్వారా నేరుగా ప్రతి నెలా ఇంటికే పింఛన్లు అందిస్తున్నామని అన్నారు. వితంతు మహిళలు, వికలాంగులు, దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు, వృద్ధులు కూడా ఎవరిపై ఆధారపడని విధంగా పింఛన్ల పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ ఇవ్వనంత మందికి పింఛన్లు అందిస్తున్నామన్నారు. పాదయాత్రలో ప్రజల కష్టాలను చూసి చలించి వాటిని తొలగించాలన్న తపనతో సీఎం జగన్ నవరత్నాలను తీసుకువచ్చారని చెప్పారు. నెలకు రూ. 1570 కోట్లు, ఏడాదికి రూ. 20 వేల కోట్లు పింఛన్ల పంపిణీకే ప్రభుత్వం ఖర్చు చేస్తోందని వివరించారు. రాష్ట్రంలో 60 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామన్నారు. అవ్వతాతల బాగోగులను సీఎం చూసుకుంటారన్నారు. బీఆర్ అంబేద్కర్ ఆశయాల మేరకు పేదరిక నిర్మూలనకు సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల్ని అమలుచేస్తున్నారని అన్నారు



## పశుగ్రాసాల క్షేత్రాలను సందర్శించిన అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్



లింగాల, ప్రజాపాలన ప్రతినిధి: మండలం లోని అంబకపల్లి గ్రామంలో శ్రీ మణికంఠ స్వయం సహాయక సంఘం సభ్యురాలు శశికళ 3 ఎకరాలలో సాగుచేసిన పశుగ్రాసాల క్షేత్రాలను వైయస్సార్ క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువుల పశుగ్రాసాలు పెంచడం ద్వారా పాల దిగుబడిని పెంచడంతోపాటు, పౌష్ఠిక విలువలు కలిగిన పశుగ్రాసం పాడి పశువుల సంతానోత్పత్తి సామర్థ్యం పెంచవచ్చును. పశుగ్రాసాలు చాప్ కట్టర్స్ తో కట్ చేసి పాడి పశువులు వేయడం వలన పశుగ్రాసాల దుబారాను తగ్గించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సమైక్య అసిస్టెంట్ పురుషోత్తమ రెడ్డి ప్రకృతి వ్యవసాయం ఐ సీ ఆర్ పీ బాదుల్లా బి తదితరులు పాల్గొన్నారు.

## సుదీర్ఘమైన చరిత్ర- అపూర్వమైన సంస్కృతి గల జిన్నా టవర్ కూల్చి వేస్తాం అనటం సమంజసం కాదు



చిలకలూరిపేట:(ప్రజాపాలన)ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి షేక్. గౌస్ అన్నారు. రాష్ట్రీయ జన క్రాంతి పార్టీ కార్యాలయంలో, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది. ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షేక్. బాజీ మాట్లాడుతూ మదర్సా లపై దాడులు చేయడం అమానుషమని, గత 11 రోజుల నుండి నిరాహార దీక్ష చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. సైనిక సమత దళ్ జిల్లా నాయకులు వంజా ముత్తయ్య బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ పట్టణ ఇన్చార్జ్ సయ్యద్. మస్తాన్ వలీ, పట్టణ అధ్యక్షులు మటన్. సుభాని, ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు షేక్. గౌస్ బాష, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు షేక్. అబ్దుల్లా, రాష్ట్రీయ జన క్రాంతి పార్టీ నాయకులు షేక్. అలీ, షేక్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుల ఆత్మీయ సమ్మేళనం: తాండ్ర సాంబశివరావు



బాపట్ల ప్రజాపాలన బ్యూరో : బాపట్ల నియోజకవర్గ మాజీ సైనికుల ఆత్మీయ సమ్మేళనం ఈరోజు పాండురంగపురం బీచ్ ఒడ్డున బాపట్ల నియోజకవర్గ మాజీ సైనిక సంక్షేమ సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అధ్యక్షత న జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక సంక్షేమ సంఘం కమిటీ వారు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న సైనికులు మరియు కుటుంబ సభ్యులు సంతృప్తి ని వ్యక్తపరిచారు. అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ మాజీ సైనిక సంక్షేమ సంఘం అభివృద్ధి గురించి అలాగే తన దృష్టికి వచ్చిన మాజీ సైనికులు ఎదురుకొంటున్న సమస్యల గురించి వివరించి భవిష్యత్ లో బాపట్ల నియోజకవర్గ మాజీ సైనికుల అభివృద్ధి కి తీసుకోబోవు ప్రణాళికలు వివరించి, సాంస్కృతిక కార్యక్రమాలలో గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేసి అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ సర్వీస్ మెన్ కమిటీ సెక్రెటరీ తోట దుర్గారావు, జాయింట్ సెక్రెటరీ అసోది రామకృష్ణ రెడ్డి, ట్రెజరర్ పువ్వాడ ఎల్లమంద మరియు మాజీ సైనికులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## 2021 - ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న షేక్ రహమతుల్లా






చందోలు(పిట్టలవానిపాలెం-ప్రజాపాలన)మండల పరిధిలోని చందోలు గ్రామానికి చెందిన షేక్ రహమతుల్లా విస్తృత సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నందుకు గాను ఆయనకు శనివారం న్యూస్ – 18 టీవీ ఛానల్ వారు 2021 – ఎక్సలెన్సీ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న షేక్ రహమతుల్లా మాట్లాడుతూ పలు సామాజిక సేవలు, కళలు, సాహిత్యం, విద్య, క్రీడలు తదితర రంగాలలో విశేష కృషి చేసినందుకు తనకు 2021 – ఎక్సలెన్సీ అవార్డును అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అదే స్ఫూర్తితో తన బాధ్యతలను పెంచుకుంటూ ముందుకు సాగుతానని అయన పేర్కొన్నారు. చందోలు గ్రామానికి చెందిన షేక్ రహంతుల్లా గొప్ప మానవతావాదం కలిగిన మంచి వ్యక్తిగా ఉండంతో మంచి గుర్తింపు లభించిందని గ్రామస్తులు, అయన శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, ప్రముఖులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ అందజేత

పొన్నూరు (ప్రజా పాలన ప్రతినిధి) : కరోనా సోకిన వారికి ఉచిత ఆక్సిజన్ అందజేసే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ప్రజా వైద్యశాల డాక్టర్ టి రాజారావు పేర్కొన్నారు. అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్, వాషింగ్టన్ డి.సి అమెరికా వారి సౌజన్యంతో అధ్యక్షులు సంజయ్ కుమార్ స్థానిక ప్రజా వైద్యశాల కు పంపిన ఆక్సిజన్ కాన్సెంట్రేట్ టర్ ను మాజీ ఎమ్మార్వో సంస్థ ప్రతినిధి గేరా అంకారావు ఆదివారం డాక్టర్ రాజారావు కు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప తూమాటి రాజారావు మాట్లాడుతూ కరోనా తో బాధపడుతున్న వారికి ఆక్సిజన్ అందజేసేందుకు మానవతా దృక్పథంలో దాతలు అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ అధ్యక్షులు సంజయ్ కుమార్ అందజేసిన ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ ద్వారా ఆక్సిజన్ ను కరోనా సోకిన పేద ప్రజలకు ఉచితముగా అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కరోనా తో బాధపడే వారికి ఇటువంటి సాయం చేసిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కైలా పౌలస్త్ బాబు, జాలాది సాల్మన్ రాజు, పి మోహన్ రావు, నక్కల ప్రసాద్, కోగంటి రామకృష్ణ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జె పి ఎల్ లీగ్ ను ప్రారంభించిన ప్రభుత్వ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట 2 జనవరి ప్రజాపాలనప్రతినిధి:జగ్గయ్య పేట ప్రీమియర్ లీగ్ (జెపిఎల్) క్రికెట్ ఆటల పోటీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ స భ్యులుసామినేనిఉదయభానులాంఛనంగా ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువ కులు క్రీడల్లో ఉత్సాహంగా రాణించాలని భవిష్యత్తు నిర్మాణంలో క్రీడలు ముఖ్యమైన పాత్ర పో షిస్తాయని తెలిపారు.అలాగేపీవీ సింధు లాంటి సా ధారణ మ హిళను ప్రపంచానికి పరిచయం చేసింది క్రీ డారంగం మాత్రమేనని క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీ రక మాన సిక ఉత్సాహం కలుగుతుందని తెలిపారు.కెరియర్లో లో త్వరగా స్థిరపడడానికి యువతీ యువ కులకు మార్గమని చదువుతోపాటు జీవితంలో ఉన్నత శిఖ రాలు అధిరోహించడానికి క్రీడలో ఒక మార్గం అని తె లిపారు.ఈ క్రీడలు కూడా స్నేహపూర్వకవాతా వరణం లో ఉండాలని గెలుపు ఓటములు సహజమని గెలిచి నా ఓడినా రేపటి భవిష్యత్తు తోడ్పాటుకు ముం దుకు వెళుతుందని క్రీడాకారులను ఉద్దేశించి ప్రసం గించా రుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీరంగాపురం రాఘవేంద్ర రావు వైస్ చైర్మన్ తు మ్మల ప్రభాకర్ రా వు ఫిరోజ్ ఖాన్ పట్టణ అధ్యక్షులు చోడ వరపు జ గదీష్ జుబేర్ నంబూరి రవి మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది రుద్ర పాటి మృతి



పొన్నూరు (ప్రజాపాలన ప్రతినిధి) :పొన్నూరు పట్టణం 23వ వార్డు కు చెందిన మాజీ కౌన్సిలర్, న్యాయవాది రుద్ర పాటి ఏసు వరప్రసాద్( బాబు) గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తెల్లవారుజామున మృతిచెందాడు. బాబు మృతి చెందటం వలన బార్ అసోసియేషన్ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ .రూత్ రాణి, పట్టణ ప్రముఖులు, లూథరన్ సంఘ సభ్యులు, క్రిస్టియన్ యూత్ సభ్యులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బాబు కుటుంబానికి వారు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వైఎస్సార్ పెన్షన్ కానుక అందజేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



నందిగామ జనవరి 2 ప్రజాపాలన ప్రతినిధి:నందిగామ నగరపంచాయితీ పరిధిలోని డివిఆర్ కాలనీ ,17 ,18 వార్డు లు, అనాసాగరం 19,20 వార్డు లు,7 ,8వా ర్డు లుమరియు 16వార్డు ల లో పెంచిన వైస్సార్ పె న్షన్ కానుక ను లబ్ధిదారులకు అందించిన ఎమ్మెల్యే" మొండితోక జగన్మోహనరావుఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఎన్నికల స మయంలో ఇచ్చిన ప్రతిఒక్క హామీ ని అమలు చేస్తు న్నారని,అవ్వ తాత లకు అక్క, చెల్లిమమ్మాలకు ఎన్ని కల ముందు ప్రజాసంకల్ప పాదయాత్ర లో ఇచ్చిన హా మీ మేరకు పింఛను కానుక పెంచి అందజేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ ,ఛైర్పర్సన్, వైస్ ఛైర్పర్సన్లు , వార్డు కౌన్సిలర్ లు,అధి కారులుపార్టీ నాయకులు, వాలంటీర్లు, పెన్షనదార్లు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



కావలి జనవరి 2 ప్రజాపాలన ప్రతినిధి : పట్టణంలోని ఒంగోలు బస్టాండ్ దగ్గర గల ఏ.వీ.ఎస్. కళ్యాణ మండపం నందు కీర్తిశేషులు. తోట. వెంకటశేషయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సరం- 2022 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కావలి పట్టణ మరియు పరిసర ప్రాంతాలలోని స్వచ్ఛంద సేవా సంస్థలకు ఐక్య ఆత్మీయ సన్మాన కార్యక్రమం ట్రస్ట్ వ్యవస్థాపకుడైన తోట.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ నీలగిరి ప్రభాకర్నాయుడు, డాక్టర్ బెజవాడ రవి కుమార్ విచ్చేసి టీవీఎస్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. అదేవిధంగా స్వచ్ఛంద సేవాసంస్థల అధ్యక్షులును సత్కరించినారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కొరకు పాటుపడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలను అభినందిస్తూ భవిష్యత్తులో మెరుగైన సమాజం కోసం కృషి చేయాలన్నారు. అదేవిధంగా టీవీఎస్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు వారు అన్ని స్వచ్ఛంద సేవా సంస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చినందుకు అభినందించారు.కావలి పట్టణానికి స్వచ్ఛంద సేవ సంస్థల ఐక్యతను చూపించారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రటరీ గాదిరెడ్డి. హరినాథ్, ట్రస్ట్ ట్రెజరర్ వేముల పాటి. మాధవ, అపోలో హాస్పిటల్ లోని ప్రముఖ గుండె వైద్యులు డాక్టర్ నీలగిరి. శ్రీకాంత్, డాక్టర్ చిగురుపాటి. శ్రావణ్ కుమార్, ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు ఎం. మాలకొండారెడ్డి, పద్మావతి శ్రీదేవి, జనవిజ్ఞాన వేదిక నాయకురాలు జీ. కళ్యాణి, దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు, తోట వెంకట శేషయ్య, దామిశెట్టి బాల సురేష్ బాబు, తోట. వెంకటేశ్వరరావు (మాజీ కౌన్సిలర్), దామిశెట్టి. పూర్ణచంద్రరావు, మూడవ వార్డు ఇన్చార్జి మండల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో కట్టెల పొయ్యి, లాంతర్లే గతి: నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట. ప్రజాపాలన :అధికారంలోకి రాగానే పెట్రోల్,డీజిల్, గ్యాస్ విద్యుత్ చార్జిలన్ని తగ్గిస్తామని ప్రజల పై భారం వేసేదే ఉండదని ప్రతిపక్ష నేతగా ప్రజలకు చెప్పిన జగన్ ముఖ్యమంత్రి కాగానే అవన్నీ మరిచిపోయారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు విమర్శించారు.నరసరావుపేట పట్టణంలో స్థానిక శివసంజీవయ్య కాలనిలో ఆయన టీడీపీ నాయకులతో కలిసి పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గ్యాస్ ధర పెరగడం వల్ల ఇబ్బందిగా ఉంటుందని అందుకే కట్టల పొయ్యి పై వంట చేసుకుంటున్నామని కొందరు మహిళలు తెలిపారు.దీనితో డా.చదలవాడ కట్టెల పొయ్యి వద్ద వంట చేస్తూ నిరసన తెలియజేశారు. రాబోయే రోజుల్లో కట్టెల పొయ్యి లాంతర్లే ప్రజలకు దిక్కవుతాయన్నారు.పెట్రోల్,డీజిల్ ధరలు విపరీతంగా పెరగడం వల్ల నిత్యావసరాలు,కూరగాయలు ధరలు రెట్టింపయ్యాయి.ఇవి చాలక విద్యుత్ ఛార్జీలు మళ్లీ పెంచుతున్నారాని,సామాన్య,మధ్య తరగతి ప్రజలు ఎలా జీవించాలి అని ప్రశ్నించారు.చెత్త మీద పన్ను వేసే చెత్త ప్రభుత్వాన్ని దించి చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు దావల నాగేశ్వరావు,జంగాల వెంకటేశ్వర్లు,మహేష్,ఆగస్టీన్, సుబ్బారావు,డాక్టర్ శశి,మల్లీ,రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి,పార్లమెంట్ అధికార ప్రతినిధి చల్లా సుబ్బారావు,తెలుగు యువత అధికార ప్రతినిధి మొహమ్మద్ రఫీ, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు బడే బాబు,మైనార్టీ నాయకులు మన్నన్ షరీఫ్,మబు,ఖలీల్,రొంపిచర్ల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ సంజీవరావు,తిరుమలకొండ నరసింహ రావు,పోత్తూరి శీను,వీరయ్య,రాయప్ప, సుభాని,చెన్నయ్య,జాన్ సైదా,రమేష్, బంగారం,సైదమ్మ,రంగమ్మ,అంజలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతి కోసం.. రోటరీ ఆధ్వర్యంలో మహా యజ్ఞం

**కరోనా, ఓమైక్రాన్ వంటి వైరస్‌ల సంపూర్ణనిర్మూలనకు ప్రత్యేకపూజలు**
**ఈ మహాయజ్ఞంలో పాల్గొన్న 80మంది రోటరీ కుటుంబ సభ్యులు**



చీరాల (ఒంగోలు) : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, 80మంది కుటుంబ సభ్యులతో, వాడరేవు, అడవిపల్లెపాలెంలోని శ్రీరామ హంస సహ్యాద్రి ఆశ్రమమందు, రోటరీ సభ్యులు మహాయజ్ఞం చేశారు.ప్రపంచ శాంతికోసం, కరోనావైరస్ పూర్తిగా నిర్మూలన కావాలని కోరుకుంటూ, ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, శ్రీ మహాలక్ష్మి సాధన పారాయణం మరియు గాయత్రీ మహాయజ్ఞం, అత్యంత భక్తి శ్రద్ధలతో



నిర్వహించారు. అనభం వెంకట సాంబశివరావు రూ.30,000/-లు ఆర్థిక సహకారంతో కొత్త పట్టలు, అన్న పానీయములకు అందజేశారు. షెడ్ నిర్మాణం కొరకు, 5 గురు రోటరీ సభ్యులు రూ.1,20,000/-లు విరాళం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, సెక్రటరీ పోలుదాసు రామకృష్ణ, చీరాల గ్రూప్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజెస్ సీఈఓ వలివేటి మురళీ కృష్ణ, గుర్రం రాఘవరావు, బదిరినాథ్, యం.వి. రామారావు, అమరా వీరాంజనేయులు, చీరాల కృష్ణమూర్తి, ఆశ్రమ నిర్వాహకులు సుమంగళి, పటేల్, భక్తులు పాల్గొన్నారు.

## డీఎస్పీ స్వీయపర్యవేక్షణలో తెల్లవారుజామున కార్డన్ సెర్చ్



చీరాల (ఒంగోలు) : ఎస్పీ మల్లికాగార్గ్ ఆదేశాల మేరకు,చీరాల డీఎస్పీ పి.శ్రీకాంత్ స్వీయ పర్యవేక్షణలో, ఇంకొల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సుబ్బారావు, ఇంకొల్లు ఎస్సై ఎన్.సి.ప్రసాద్ మరియు సర్కిల్ సబ్ ఇన్స్పెక్టర్స్ మరియు పోలీస్ సిబ్బంది 62 మందితో కలిసి, ఇంకొల్లు మండలం పూస పాడు గ్రామం నందు, తెల్లవారుజామున కార్డన్ సెర్చ్ నిర్వహించి,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిని గుర్తించడమే కాకుండా, అక్రమ మద్యం, నాటుసారా, గంజాయి అరికట్టడం కోసం, ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహించి, ప్రతి ఇంటిని సోదా చేయగా, సరైన ధ్రువపత్రాలు లేని,14 ద్విచక్ర వాహనములను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం చీరాల డీఎస్పీ పి.శ్రీకాంత్ మాట్లాడుతూ, అనుమానిత వ్యక్తులపై నిఘా, అక్రమ మద్యం, నిర్మూలన చేయుటకు ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు, చట్ట వ్యతిరేక కలాపాలకు పాల్పడే వారిపై,కఠిన చర్యలు తీసుకుంటామని, ఒమైక్రాన్ కరోన జాగ్రతలు పాటించాలని సూచించారు. అనంతరం సరైన ధ్రువపత్రాలు లేని 14 ద్విచక్ర వాహన ములను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ఎడల, ఇంకొల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ 9121102147, ఇంకొల్లు ఎస్సై 9121102148 మరియు 100 కు కాల్ చేయమని డీఎస్పీ పి. శ్రీకాంత్ వివరంగా ప్రజలకు తెలియజేసారు.



## శరవేగంగా జామీయా మసీదు నిర్మాణ పనులు..

**శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**



నరసరావుపేట. ప్రజాపాలన :లి100 సంవత్సరాల చరిత్ర గల జామీయా మసీదు నిర్మాణం నరసరావుపేటలో శరవేగంగా జరుగుతుంది. ఫౌండేషన్ పనులు పూర్తైన నేపథ్యంలో ఆదివారం శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మసీదు నిర్మాణ పనులను పరిశీలించారు.. అనంతరం మాట్లాడుతూ.. పనులు వేగంగా జరుగుతున్నాయని, నెలాఖరులో మొదటి అంతస్థు స్లాబ్ వేసేలా పనులు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రాచీన మందిరాల నిర్మాణ అవకాశాలు కొందరికే వస్తాయని అన్నారు. అల్లా దయతో ఇవాళ ఇంతటి ఘన చరిత్ర గల మసీదు నిర్మాణం చెపట్టే అవకాశం రావడం అదృష్టం అని అన్నారు. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా కాంప్లెక్స్ నిర్మాణం కూడా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఖాజావలి మాస్టర్ , ఖాదర్ బాష , యస్రా , బాబు , ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## తెలుగు పౌరాణిక పద్యాలు, సినిమా పాటల పోటీలు

చిలకలూరిపేట:(ప్రజాపాలన)క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని జనవిజ్ఞాన వేదిక, ఘంటశాల గానసుధ ,చిలకలూరిపేట వారి సంయుక్త ఆధ్వర్యంలో 9.1.22 ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక శ్రీరస్తు మినీ ఫంక్షన్ హాలు ఆవరణలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో పౌరాణిక పద్యాలు మరియు సినిమా పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు, కన్వీనర్లు దార్ల బుజ్జిబాబు, గొట్టిపాటి రామారావు, బూదాటి కోటయ్య తెలియజేసారు. విజేతలకు రెండు విభాగాలలో విడివిడిగా ప్రథమ, ద్వీతీయ, తృతీయ బహుమతులుగా 5000/-, 3000/-, 2000/- నగదు, మరియు మెమేంటోలు, ఇవిగాక మరో పన్నెండు మందికి రెండు విభాగాలలో విడివిడిగా నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఇతర వివరాలకు ఏ.వి. శివయ్య ను 9493775555 సెల్ నెంబర్లో సంప్రదించాలని వారు కోరారు..

## పింఛన్లు పంపిణీ చేసిన అమరా



కావలి జనవరి 2 ప్రజాపాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో కావలి శాసనసభ్యులురామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఎఎంసి చైర్మన్ మన్నెమాల సుకుమారెడ్డి సూచనలతో ఆదివారం 33 వార్డులో నూతన పింఛన్ లను వైకాపా నాయకులు అమర యాదగిరి సుబ్బరాయుడు గుప్తా ఆధ్వర్యంలో పెంక్షన్ దారులకు 2500 రూపాయలు పింఛన్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రజనీ . వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కందిశెట్టి రాఘవేంద్ర. చిల్లర నరసింహారావు. బొగ్గవరపు వెంకటేశ్వర్లు.రెక్కల వెంకటేశ్వర్లు.ఓలేటి రాము. ఆనాల బ్రహ్మయ్య .వెలుగూరి వెంకట నవీన్ కుమార్. సొంతం శెట్టి సుబ్రహ్మణ్యం. చెక్క మాల్యాద్రి .కాస విజయ్. మరియు వాలంటరీ లు.పట్నం జయంతి. అనాలా కవిత .పైడా కల్యాణి. కాసుల విజయ.అబ్దుల్ రెహామాన్ దారా శ్రీకాంత్. మంద జగదీష్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల ఫెక్షన్లను వెంటనే పెంచాలి



పొన్నూరు (ప్రజా పాలన ప్రతినిధి) :ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం ఆదివారం స్థానిక వెంకట సీతారామ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు రావిపాటి ఆంజనేయులు మాట్లాడుతూ 30 సంవత్సరాలు పై నుండి ఉద్యోగ విరమణ చేసిన వారికి మూడువేల రూపాయలు ఇవ్వడం దారుణమని పేర్కొన్నారు .సుప్రీం కోర్ట్ ఆదేశాలనుసారం 7500 రూపాయలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిపో మేనేజర్ ఫణి చక్ర తేజ మాట్లాడుతూ ఆర్టీసీ అభివృద్ధికి ఎనలేని సేవలు చేసిన రిటైర్డ్ ఎంప్లాయిస్ ను ఆమె కొనియాడారు. ఆర్టీసీ తరఫున తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు. సమావేశంలో భవిష్యత్తు ప్రణాళిక, సమస్యల పరిష్కారంపై సభ్యులు చర్చించారు. బాపట్ల డిపో రిటైర్డ్ ఎంప్లాయిస్ కార్యదర్శి డానియల్, వెంకటేశ్వరరావు, ఎస్ ఎం ఎం రావు, పీకే రావు, రజాక్, జగపతి తదితరులు పాల్గొన్నారు.

## శేఖర్ రెడ్డి పరామర్శ లో జనార్ధన్ రెడ్డి



కావలి జనవరి 2 ప్రజాపాలన ప్రతినిధి :శస్త్ర చికిత్స కు గురై బెంగళూరు లో విశ్రాంతి తీసుకొంటున్న ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరరెడ్డిని జలదంకి వైసిపి నేత జనార్ధన్ రెడ్డి ఆది వారం కలిసి పరామర్శించారు. మండలానికి చెందిన వైసిపి నేత లతో కలిసి ఆయన చంద్రశేఖర్ రెడ్డి ని కలిసి సంపూర్ణ ఆరోగ్యం తో ప్రజల మధ్యకు రావాలని కోరారు. నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలు మెండుగా ఉన్న శేఖర్ రెడ్డి తిరిగి పాత ఉత్సాహం తో సంక్రాంతి నాటికి ప్రజల మధ్య ఉండడమే తమ ఆశయం గా పేర్కొన్నారు. భగవంతుని తో పాటు ప్రజల ఆశీర్వాదం తనకు అండగా ఉందని నియోజకవర్గ ప్రజలకు తన నూతన సంవత్సర శుభాకాంక్షలు అందించాలని శేఖర్ రెడ్డి జనార్ధన్ రెడ్డి ని కోరారు.



## వైసీపీని ఎదుర్కొనే సత్తా తెలుగుదేశానికి లేదు

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ముత్యాలంపాడు, వాంబే కాలనీ, లక్ష్మీనగర్, మధురానగర్, మాచవరం, గవర్నర్ పేట, రామకృష్ణాపురంలలో 2,500 కు పెంచిన పెన్షన్ లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ గత తెలుగుదేశం హయాంలో అస్తవ్యస్థంగా ఉన్న పింఛన్ల విధానాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి సరళీకకృతం చేశారన్నారు. పాలనలో ఎప్పటికప్పుడు నూతన విధానాలకు శ్రీకారం చుడుతూ ముందుకు సాగుతున్నారన్నారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీల పేరిట సంక్షేమ పథకాలను ప్రజలకు అందకుండా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు దోచుకుతిన్నారని గుర్తుచేశారు. కానీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా సంక్షేమాన్ని ప్రజలకు ఇంటి వద్దకే అందజేస్తున్నట్లు వెల్లడించారు. తల్లిదండ్రులను పిల్లలు చూడని ప్రస్తుత తరుణంలో.. సీఎం జగన్మోహన్ రెడ్డి గారు ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా నిలిచారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ ను రూ. 2,500 పెంచి.. వారి జీవితాల్లో ఆనందాన్ని నింపారన్నారు. మధ్యంతర ఎన్నికల గూర్చి చంద్రబాబు మాట్లాడటం హాస్యాస్పదమని ఎమ్మెల్యే మల్లాది విష్ణు గారు అన్నారు. వైసీపీతో పోటీ పడి జగన్మోహన్ రెడ్డి ప్రభంజనాన్ని తట్టుకుని నిలబడే సత్తా తెలుగుదేశానికి లేదని వ్యాఖ్యానించారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు జరిగిన ప్రతి ఎన్నికల నుంచి తెలుగుదేశం పారిపోవటమే ఇందుకు నిదర్శనమన్నారు. ఎన్నికల ముందు హడావుడిగా పెన్షన్ ను పెంచిన తెలుగుదేశం నేతలకు పెన్షన్ల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మల్లాది విష్ణు అన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు అందించే పింఛన్ పై కూడా రాజకీయాలు చేయాలనుకోవడం సిగ్గుచేటన్నారు. ఒకప్పుడు తెలుగుదేశం ప్రభుత్వంలో ఒకరు చనిపోతే తప్ప రెండో వారికి పెన్షన్ రాని పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. కానీ దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అప్పటి దాకా రూ. 75 ఉండే పింఛన్ ను 2006 ఏప్రిల్ 1 నుంచి 200 కు పెంచారని గుర్తుచేశారు. ఆయన తనయుడిగా సీఎం జగన్మోహన్ రెడ్డి తండ్రి ఆశయాలను కొనసాగిస్తున్నారన్నారు. శాచ్యురేషన్ పద్ధతిలో ప్రతిఒక్కరికీ పింఛన్ అందించడం జరుగుతోందన్నారు. వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి నెలా తొలి రోజే 95 శాతానికి పైగా లబ్ధిదారులకు నేరుగా ఇళ్ల వద్దకే పింఛన్లను అందిస్తున్నామని మల్లాది విష్ణు గారు అన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్న, సుదూర ప్రాంతాలలోని లబ్ధిదారులకు కూడా తొలి మూడు రోజుల్లోనే ఇవ్వడం జరుగుతోందన్నారు. సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి ప్రస్తుతం అందిస్తున్న 23,949 పెన్షన్లతో పాటుగా కొత్తగా మంజూరైన 972 పెన్షన్లను కలుపుకుని మొత్తం 24,921 మందికి ఈనెల నుంచి 2,500 రూపాయలు అందజేయబోతున్నట్లు మల్లాది విష్ణు గారు వివరించారు. దీని ద్వారా పింఛన్ దారులకు ప్రతినెలా రూ. 6 కోట్ల 35 లక్షల 40 వేలు లబ్ది చేకూరనుందని తెలిపారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలన్నదే సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఈ సందర్భంగా మల్లాది విష్ణు అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు పెనుమత్స శిరీష సత్యం, జానారెడ్డి, కొంగితల లక్ష్మీపతి, నాయకులు బెవర నారాయణ, అంగిరేకుల గొల్లభామ నాగేశ్వరరావు, ఆత్మకూరు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన పెన్షన్లు అందించిన ఎమ్మెల్యే ముదునూరి



నరసాపురం, జనవరి 2 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణంలోని 15వ వార్డులో ఆదివారం శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు పర్యటించారు. ఈ పర్యటనలో కొత్తగా మంజూరైన పెన్షన్లు మరియు 2250 నుంచి 2500 రూపాయలు పెంచిన పెన్షన్లను ఆయన పంపిణీచేశారు. తెల్లవారుజామున శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను అందజేశారు. స్థానిక ప్రజలు మంచినీరు, డ్రైనేజీ సమస్యలను శాసనసభ్యులు దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించి తక్షణ పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. వృద్ధులకు ప్రతినెలా అందజేసే పింఛన్ మొత్తాన్ని 2250 నుంచి 2500 రూపాయలకు పెంచడంతో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, చర్మకారులు, నేతన్నలకు అందజేసే పింఛను మొత్తాన్ని క్రమక్రమంగా మూడువేల రూపాయల వరకు పెంచుతానని ముఖ్యమంత్రి ఇచ్చినమాట వారికి నిజమైన భరోసాగా నిలుస్తుందని ఆయన అన్నారు. ప్రస్తుతం 2250 రూపాయలు అందజేస్తుండగా నూతన సంవత్సర కానుకగా జనవరి 1నుంచి మరో 250 రూపాయలు పెంచి 2500 రూపాయలు పింఛన్ మొత్తాన్ని అందచేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి తన పాదయాత్రలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఇచ్చిన మాటప్రకారం మొదట 2,000 రూపాయలు పెన్షన్ ను 2,250 రూపాయలకు పెంచడం జరిగిందని దానిని నిన్నటి నుంచి 2500 రూపాయలకు పెంచడం జరిగిందని ఆయనతెలిపారు .పెంచిన పెన్షన్ ను 1 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గుంటూరులో ప్రారంభించడ జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా కమిటీ చైర్ పర్సన్ బర్రి లీల, రాష్ట్ర కార్యదర్శి బర్రి శంకర్, పార్టీ పట్టణ అధ్యక్షులు భూసారపు జయప్రకాశ్, మున్సిపల్ కమిషనర్ పి ఎం. సత్యవేణి, పార్టీ నాయకులు పెదసింగు శంకర్, కావలి నాని, అండ్రాజు చల్లారావు, మోకా రాజు, కోటిపల్లి దొర్రయ్య, జయరాజ్ సింగ్, వంగా శ్రీకాంత్ ఖన్నా, ద్వారా ప్రకాష్ మున్సిపల్ ఎఈ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# కమీషన్ల కోసం కమీషనర్

### షామియానా వేస్తే పైసలు కట్టాల్సిందే

### లేఅవుట్లు వేస్తే "కమిషనర్ టాక్స్" కట్టాల్సిందే


### తోపుడుబండ్ల వ్యాపారులను వదలని కమిషనర్

### సిపిఐ నేత డేగా సత్యం




కావలి జనవరి 2 ప్రజాపాలన ప్రతినిధి : కమీషన్ల కోసం కమిషనర్ ముందు ఉంటారని, షామియానాలు లేస్తే పైసలు కట్టాల్సిందే, లేఅవుట్లు వేస్తే కమిషనర్ టాక్స్ కట్టాల్సిందే, తోపుడుబండ్ల వ్యాపారులకు సైతం వదలని కమిషనర్ పై ఏసీబీ అధికారులు దృష్టి సారించాలని అతను చేసే అవినీతి పేదల మెడలకు ఉరి తాళ్లు బిగించే పరిస్థితి నెలకొంది అని , ప్రతి పనికి ఒక రేటు చెల్లిస్తేనే పని అవుతుందని ఇది అరికట్టాలంటే ఏసీబీ అధికారులు ,అధికార పార్టీ నేతలు చర్యలు తీసుకోవాలని సిపిఐ కావలి డివిజన్ కార్యదర్శి డేగా సత్యం ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ లో ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ కావలి మున్సిపాల్టీ ఏర్పడ్డాక మున్సిపల్ కమిషనర్ గా 70వ వక్తిగా శివారెడ్డి భాధ్యతలు చేపట్టితే ఎవరు చేయని అవినీతి ఈయన హయాంలోనే జరుగుతుందని దీనిని అధికార పార్టీ నేతలు అరి కట్టాలన్నారు. అలానే కమీషనర్ ఆగడాలు పట్టణంలో రోజు రోజుకు శృతి మించుతున్నాయని తోపుడు బండ్ల దగ్గర నుంచి ,రోడ్డు పక్కన పెట్టుకొని బంకుల వరకు ఎవరినీ వదలటం లేదని నెలకు మాముళ్ల లెక్కలో శానటరీ వర్కర్లచే దోపిడీ చేస్తున్నారని మున్సిపల్ బిల్లు బుక్కులు కాకుండా సొంత బిల్లు రసీదులు ఇస్తూ ఇష్టానుసారంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. అలానే కావలిలో సొంత ఇండ్ల నిర్మాణం చేయాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారని మున్సిపల్ చలానా కాకుండా ప్రతి భవంతికి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు. అలానే ఈ దోపిడీని అధికారపార్టీ నేతలు సమర్థించకుండా ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలానే కావలి పట్టణంలో ప్రయివేటు లేఅవుట్ వేయాలంటే అనేక పర్మిషన్లు తీసుకోవాలని ఉన్నా ఈయనకు లక్షల్లో ప్రత్యేక పన్ను చెల్లిస్తే ఎలా అయినా నిబంధనలు తుంగలో తొక్కి లే అవుట్ వేసుకోవచ్చు అనే ఆరోపణలు ఉన్నాయన్నారు. అలానే ఈయనకు ప్రత్యేక పన్ను చెల్లించే పేదలకు సి.పి.ఐ పార్టీ అండగా ఉంటుందని ఎవరూ ప్రభుత్వం నిర్ణయించిన చలానాకు మించి ఇవ్వకుండా అవసరమైతే ఎసిబి అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. అదే కాకుండా వితంతువులకు ,వృద్ధాప్యం ఉన్నవారికి పించన్లు ఇవ్వాలన్నా అధికార పార్టీ నేతలు ,కమీషనర్ ఆదేశాలు ఉంటేనే ఇస్తున్నారని వీటి వల్ల పేదల కన్నా వైసీపీ పార్టీకే డామేజ్ జరుగుతుందని ఆయన తెలిపారు. అలానే పేదలను ముక్కు పిండి వసూలు చేసే కార్యాక్రమాలు ఆపకపోతే మున్సిపల్ కార్యాలయంను భాదితులతో ముట్టడిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొండయ్య పాల్గొన్నారు.

## 4న మండల పరిషత్ ప్రత్యేక సమావేశం



కారంపూడి... జనవరి02...ప్రజాపాలన... ప్రతినిధి :రాష్ట్ర ఎన్నికల కమిషన్ మున్సిపాలిటీ తరహాలో మండల పరిషత్ లలో రెండవ ఉపఎంపిపి ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఈ నెల 4వ తేదీన ఉపఎంపిపి ఎన్నిక కోసం అధికారులు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రెండవ ఉపఎంపిపి ని ఎన్నుకోవడం జరుగుతుంది. ఇటీవల జరిగిన ఎంపిపి, ఉపఎంపిపి ఎన్నికలలో పార్టీ అధిష్టానం రెడ్డి సామజిక వర్గానికి చెందిన కొదమగుండ్ల ఎంపిటీసీ మేకల. శారదశ్రీనివాసరెడ్డి కి ఎంపిపిగా అవకాశం కల్పించింది. ఉపఎంపిపిగా కారంపూడి 1 ఎంపిటీసీ గుండెబోయిన. అమృతలక్ష్మి ని పార్టీ అధిష్టానం నియమించింది. ఈ నేపథ్యంలో బీసీ ముదిరాజ్ సామజిక వర్గానికి చెందిన అమృత లక్ష్మికి ఉపఎంపిపి పదవి రావటానికి వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం అధ్యక్షులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి చక్రం తిప్పి కారంపూడి 1 ఎంపిటీసీ కి పదవి ఇప్పించటంలో విజయం సాధించారాని చెప్పవచ్చు. ప్రస్తుతం రెండవ ఉపఎంపిపి ఎన్నికకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇవ్వటంతో ఈ సారి ఈ పదవి రూరల్ గ్రామాలలోని ఎంపిటీసీ లకు దక్కే అవకాశం స్పష్టంగా ఉంది. ఇప్పటికే కారంపూడి టౌన్ కు సంబంధించి జడ్పీటీసీ, ఉపఎంపిపి, మండల కోఆప్షన్ సభ్యుడు పదవులను పార్టీ అధిష్టానమైన మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి అయన సోదరుడు వైసీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి లు కారంపూడికి చెందిన వారికే అవకాశం కల్పించారు ఉపఎంపిపి అమృత లక్ష్మి బీసీ సామజిక వర్గం కాగా జడ్పీటీసీ మైనారిటీ ముస్లిం వర్గానికి కోఆప్షన్ సభ్యులు దళితులకు కేటాయించారు. దీనితో ఉపఎంపిపి పదవి మండలంలో ఎవరికీ వరిస్తుందా అనేది అర్థం కానీ ప్రశ్నగా మారిందని చెప్పవచ్చు. కమ్మ సామజిక వర్గానికి ఈ పదవి వరిస్తుందని మండలంలో ప్రచారం జోరుగా సాగుతుంది. కారంపూడి మండలంలో కమ్మ సామజిక వర్గానికి చెందిన ఓటర్లు కూడ ఎక్కువగా ఉండటంతో ఈ సారి ఈ పదవి అదే సామజిక వర్గానికి పార్టీ అధిష్టానం కేటాయిస్తుందా అనేది వేచి చూద్దాం. మరో పక్క నరమాలపాడు ఎంపిటీసీ ఎస్టి సామజిక వర్గానికి చెంది ఉండటంతో తమకే ఈ పదవి వరిస్తుందని అదే సామజిక వర్గానికి చెందిన కొందరు భావిస్తున్నారు. ఏది ఏమైనా అధిష్టానం చూపు ఎవరి వైపు ఉంటుందా అనేది ఎంపిటీసీ సభ్యులలో టెన్షన్ మొదలైందని చెప్పవచ్చు.


## అమెరికాలో స్థాపించబడిన బహుళజాతి సంస్థకు, సెయింట్ ఆన్స్ విద్యార్థిని ఎంపిక

### మొబివిల్ టెక్నాలజీస్ కంపెనీ ఇంటర్న్షిప్ కం ప్లేస్‌మెంట్‌కు ఎంపికైన కళాశాల విద్యార్థిని



చీరాల (ఒంగోలు) : అమెరికాలోని సిలికాన్ వ్యాలిలో స్థాపించబడిన ప్రముఖ బహుళజాతి కంపెని మొబివిల్ టెక్నాలజీస్ సంస్థ ఇంటర్నషిప్ కమ్ ప్లేస్‌మెంట్‌కు, చీరాలసెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థిని ఎంపికైనట్లు, కళాశాలసెక్రటరి వనమా.రామ కృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల.లక్ష్మణరావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలియజేశారు.మొబివిల్ టెక్నాలజీస్ 2012లో అమెరికా లోని సిలికాన్ వ్యాలిలో స్థాపించబడిన బహుళజాతి సంస్థ, చెన్నై, బెంగుళూరు మరియు హైదరాబాద్లో ఈ కంపెనీకు బ్రాంచీలు కలవు. ఈ సంస్థ పి.సి.బిడిజైనింగ్, టెస్టింగ్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ వంటి ప్రాజెక్ట్ ఇంజినీరింగ్ సర్వీసెస్‌లో పేరుగాంచిన బహూళజాతి సంస్థ, ఈ సంస్థ వారు ఇటీవల కళాశాల యం.బి.ఎ.ఆఖరి సం.చదువు తున్న విద్యార్థులకు ఇంటర్నషిప్ కమ్ ప్లేస్మెంట్ కు జరిగిన ఆన్లైన్ ఇంటర్వ్యూలలో, గోరంట్ల.మానస ఎంపికైనట్లు,కళాశాల ప్రధాన అధ్యాపకులు మొయిదవేణుగోపాలరావు తెలియజేశారు. ఈ ఇంటర్నషిప్ కమ్‌ప్లేస్మెంట్ ఎంపి కలలో ఎంపికైనవిద్యార్థినికి, నెలకు రు.15,000 స్టైఫండ్ ఇస్తారని, 6నెలల తరువాత సం.నకు, రు.2 లక్షల వేతనముతో, హైచ్ ఆర్ విభా గములో ఉద్యోగఅవకాశాన్ని కల్పిస్తారని, కళాశాల ప్రాంగణ ఎంపికలఅధికారి యన్.పూర్ణచంద్రరావు తెలిపారు.మొలివిల్ టెక్నాలజీస్ వారు, నిర్వహించిన ఇంటర్నషిప్ కమ్ ప్లేస్‌మెంట్ ఎంపికైన విద్యార్థిని గోరంట్ల మానసకు, యం.బి.ఎ.విభాగాధిపతి డా.ఆర్. ఇమ్మానియేల్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతరసిబ్బంది మరి యు విద్యార్థిని, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## వి కె ఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల కలయిక సమ్మేళనం



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి జనవరి02: గన్నవరం మండలం కేసరపల్లి మేథా టవర్ రోడ్డు లోని వికేఆర్ కళాశాల నూతన ప్రాంగణంలో కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. పూర్వ విద్యార్ది. విజయవాడ తూర్పుఎమ్మెల్యే గద్దె రామ్ మోహనరావు డి.యస్ .పి ఎన్ బి.మురళీకృష్ణ, ఎంపిపి అనగాని రవి.టీఎస్ ఆర్కే ప్రసాద్, కళాశాల యాజమాన్య కమిటీ అద్యక్షులు మోటపర్తి వెంకట్, కరస్పాండెంట్ రత్న ప్రసాద్.,పెద్దలు పి.జగదీశ్వరావు. మద్దకూరి విజయకుమార్ గన్నె వెంకట్రావు, చౌదరి.,రాంబాబు, డివియస్ గారు బి.శ్రీనివాసరావు.,పలువురు పారిశ్రామిక వేత్తలు, ఉద్యోగులు, వ్యాపారులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు పెట్టిన కంపెనీల్లో కళాశాలలో మెరిట్ విద్యార్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని తీర్మానం చేసారు కళాశాల చరిత్ర చారిత్రాత్మకంగా నిలిచేందుకు అందరూ కృషి చేస్తామన్నారు.జాతీయ స్థాయి కంపెనీల్లో ఉద్యోగాలు వచ్చేలా చేస్తామని మోటపర్తి వెంకట్ తెలిపారు పూర్వపు అద్యాపకులను ఘనంగా సన్మానించారు.

## చీరాల, వేటపాలెం మండలాలలో పోలీసులు, సెబ్ అధికారుల కార్డన్ సెర్చ్



చీరాల (ఒంగోలు) : చీరాల రాంనగర్, ఆదినారాయణపురం లలో టూటౌన్ పోలీసులు, సెబ్ అధికారులు సంయుక్తంగా తెల్లవారుజామున కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమతిపత్రాలు లేని పదిహేను ద్విచక్రవాహనాలను సీజ్ చేశారు. సారానిల్వలను కూడా స్వాధీనపర్చుకుని,ఒక మహిళను అరెస్టు చేశారు.ఎవరైనానేరస్థులు తలదాచుకున్నారా అన్నవిషయమై ఆరాతీశారు. అసాంఘిక శక్తులకు ఆశ్రయమిస్తే కఠినాచర్యలు తప్పవని హెచ్చరించారు.టూటౌన్ సీఐ.విజయకుమార్ మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీకాంత్ పర్యవేక్షణలో,కార్డన్ సెర్చ్ నిర్వహించామని చెప్పారు. నేరస్థులపై నిరంతరనిఘా ఉంటుందని హెచ్చరించారు.సెబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సోమయ్యతో పాటు,ఎస్సై వినీల, సిబ్బంది కూడా ఈ దాడుల్లో పాల్గొన్నారు. -వేటపాలెం మండలం లక్ష్మీపురం గ్రామంలో చీరాల రూరల్ సీఐ రోశయ్య ఆధ్వర్యంలో,పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలులేని పది ద్విచక్రవాహనాలు, ఒకఆటో, ఒక రౌడీషీటర్ దగ్గర తెలంగాణరాష్ట్రానికి చెందిన మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. రౌడీషీటర్‌ని రిమాండ్ కి పంపుతామని సీఐ రోశయ్య చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలో ఉన్న ఎస్.ఐ.లు జి సురేష్, కె.సుబ్బారావు, అహ్మద్ జానీతో పాటు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముమ్మరం గా పోలేరమ్మ జాతర ఏర్పాట్లు: కమిటీ ప్రతి నిధి బాల మురళీ రెడ్డి



కావలి, జనవరి2 ప్రజాపాలన ప్రతినిధి : కావలి పోలేరమ్మ జాతర పద్నాలుగేళ్ల తర్వాత ఈ నెల 9 న నిర్వహిస్తున్న క్రమంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.ఇందుకు సంబంధించి ఇప్పటికే యమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాట్లకు సంబంధించిన పలు కమిటీలు రౌండ్ ది క్లాక్ తమ విధులు నిర్వహిస్తున్నారు. ఆహ్వాన కమిటీసభ్యులు ఈతముక్కల బాలమురళీ రెడ్డి సహచర సభ్యులు కాటా వెంకారెడ్డి, ఆదిశేషారెడ్డి, సురేంద్ర రెడ్డి, జనిగర్ల మహేంద్ర యాదవ్ ల తో ఆదివారం కళుగోలమ్మ ఆలయం లో అమ్మవారి అలంకారాలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించారు. ఈ సందర్భంగా బాల మురళీ రెడ్డి పాత ఊరి లోని గాలి గంగమ్మ గుడి వద్ద నుంచి కలుగోళమ్మ గుడి వరకు ఉన్న ఆలయాల్లోని దేవతా మూర్తుల కు చేయాల్సిన పూల అలంకరణలను పసంబంధిత నిపుణులకు అప్పగించారు.పోలేరమ్మ గుడి పరిసరాలను పరిశుభ్ర పరిచి, క్యూ లైన్ల నిర్మాణం పై తీసుకోవాల్సిన చర్యలను చేపట్టినట్లు తెలిపారు. శాసనసభ్యులు ప్రతాప్ కుమార్ రెడ్డి సూచనల మేరకు ఉత్సవం అందరూ ప్రశంసించేలా చేయడమే కాక పెరిగిన కావలి పట్టణ వాసులందరికీ పోలేరమ్మ ఆశీస్సులు లభింపచేయడమే లక్ష్యం గా పెట్టు కున్నట్లు మురళీ రెడ్డి తెలిపారు. కావలి వాసులందరు ఈ ఉత్సవాలు విజయ వంతం అయ్యేందుకు సహకరించాలని ఉత్సవ కమిటీ తరపున విజ్ఞప్తి చేశారు.

## పెళ్లి కాకుండానే ఫుల్ గా ఎంజాయ్ చేస్తున్నారుగా..!



సౌత్ స్టార్ హీరోయిన్ నయనతార ప్రస్తుతం వరుస సినిమాలతో లేడీ సూపర్ స్టార్ గా దూసుకు పోతున్న విషయం తెల్సిందే. ఇదే సమయంలో ఈ అమ్మడు నిర్మాతగా కూడా సినిమాలను నిర్మిస్తూ ఉంది. ఇక ఈమె గత కొన్నాళ్లుగా దర్శకుడు విఘ్నేష్ శివన్ తో ప్రేమలో ఉన్న విషయం కూడా తెల్సిందే. వీరి పెళ్లి అదుగో ఇదుగో అంటూ రెండు మూడేళ్లుగా ప్రచారం జరుగుతూ వస్తుంది. పెళ్లి మాట ఏమో కాని ఇద్దరు కూడా దంపతుల మాదిరిగా లైఫ్ ను ఎంజాయ్ చేస్తున్నట్లుగా మీడియా వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. తమిళ మీడియాలో చాలా కాలంగా వీరిద్దరు సహజీవనం సాగిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. వారు ఆ విషయాన్ని ఖండించలేదు.. అలా అని నిజం అనడం లేదు.పండుగా.. ప్రత్యేక సందర్బం.. పుట్టిన రోజు సందర్బం ఏదైనా కూడా ఇద్దరు కలిసి ఎంజాయ్ చేయడం చూస్తున్నాం. కేరళలో ఓనం పండుగ కోసం విఘ్నేష్ ను వెంట పెట్టుకుని ప్రత్యేక విమానంలో వెళ్లిన నయనతార తాజాగా కొత్త సంవత్సర వేడుకలను దుబాయిలో చేసుకుంది. విఘ్నేష్ శివన్ మరియు నయతార కలిసి బూర్జ్ ఖలీఫా ముందు ఫొటోలకు ఫోజులు ఇచ్చారు. వీరి ఫొటోలు ఎప్పటిలాగే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పెద్ద ఎత్తున వీరి పెళ్లి.. ప్రేమ గురించి మళ్లీ మీడియాలో ప్రచారం జరుగుతోంది. పెళ్లి కాకుండానే ఫుల్ గా ఎంజాయ్ చేస్తున్నారంటూ మీడియాలో కొందరు కామెంట్స్ చేస్తున్నారు. విఘ్నేష్ శివన్ మరియు నయనతార లు కలిసి సహజీవనం సాగిస్తున్నారు అనేందుకు పలు సాక్ష్యాలు ఉన్నాయంటూ చెబుతున్న తమిళ మీడియా ఇప్పుడు దీన్ని కూడా ఒక సాక్ష్యంగా చూపుతున్నారు. ఇద్దరు ఇప్పుడు కాకున్నా ఇంకొన్నాళ్లకు అయినా పెళ్లి చేసుకుంటారు. ప్రస్తుతం నయనతార హీరోయిన్ గా వరుసగా సినిమాలు చేస్తుంది. ఇలాంటి సమయంలో పెళ్లి చేసుకుంటే ఖచ్చితంగా ఆఫర్లు తగ్గుతాయి. అందుకే ఆమె పెళ్లికి ముందు వరకు సాధ్యం అయినన్ని ఎక్కువ సినిమాలు చేయాలని భావిస్తుంది. అందులో భాగంగానే ఈమద్య ఏడాదికి రెండు మూడు అంతకు మించి కూడా కమిట్ అయ్యి చేస్తుంది. వచ్చే కొత్త ఏడాది వరకు అయినా వీరిద్దరు దంపతులుగా మారుతారేమో చూడాలి.

## బాలయ్య నెక్ట్స్ లో పవర్ఫుల్ డైలాగ్ ఓ రేంజ్ లో వైరల్.!



నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన లేటెస్ట్ అండ్ మోస్ట్ అవైటెడ్ మాస్ చిత్రం "అఖండ" రిలీజ్ అయ్యి ఎంత పెద్ద విజయాన్ని అందుకుందో అందరికీ తెలిసిందే. తన హ్యాట్రి దర్శకుడు బోయపాటి శ్రీనుతో తీసిన ఈ భారీ సినిమా ఇప్పటికీ కూడా సాలిడ్ రన్ ని కనబరుస్తుంది.ఇక ఈ సినిమా తర్వాత బాలయ్య లైనప్ మరింత ఆసక్తిగా మారింది. మరో మాస్ దర్శకుడు గోపీచంద్ మలినేని తో బాలయ్య తన 107వ సినిమా చేస్తుండగా ఈ దర్శకుడు అలానే మాస్ మహారాజ్ రవితేజ బాలయ్య టాక్ షో అయినటువంటి "అన్ స్టాప్పబుల్" కి రాగా ఇందులో బాలయ్య గోపీచంద్ సినిమాలో ఉన్న ఓ పవర్ ఫుల్ డైలాగ్ ఇప్పుడు ఇంట్రెస్టింగ్ గా మారింది.అదేమిటంటే "రేయ్ రోడ్డు మీదకి జింక వచ్చిందనుకో ఎవడైనా హారన్ కొడతాడు అదే సింహం వచ్చిందంటే ఇంజిన్ కూడా ఆపేసి సైలెంట్గా కూర్చుంటాడు అక్కడ ఉన్నది సింహం రా రేయ్" అని ఉంటుందట. ఇప్పుడు ఇదే సోషల్ మీడియాలో మరియు బాలయ్య అభిమానుల్లో ఓ రేంజ్ లో వైరల్ అవుతుంది.

## పుష్ప నిజంగానే బాలీవుడ్ సూపర్ స్టార్ ను కొట్టాడా?



అల్లు అర్జున్ లక్ ఏంటో కాని.. అంటూ అభిమానులు మరియు ఇండస్ట్రీ వర్గాల వారు చర్చించుకుంటున్నారు. 2020 సంవత్సరంలో అల వైకుంఠ పురంలో సినిమా తో వచ్చిన బన్నీ ఇండస్ట్రీ హిట్ ను దక్కించుకున్నాడు. ఆ సినిమా థియేటర్ రన్ పూర్తి అయిన వెంటనే కరోనా మొదలైంది. అల వైకుంఠపురం లో సినిమా కాస్త తేడాతో కరోనాను తప్పించుకుంది. కరోనా వల్ల పుష్ప సినిమా షూటింగ్ ఆలస్యం అయ్యింది. అయితే ఆలస్యం చేయకుండా షూట్ పూర్తి అయిన వెంటనే విడుదల చేయడం జరిగింది. సెకండ్ వేవ్ తర్వాత స్పీడ్ గా షూట్ ను ముగించి మూడవ వేవ్ కు కాస్త ముందు విడుదల చేయడం జరిగింది. పుష్ప ఇంకా థియేటర్ లో ఉండగానే మూడవ వేవ్ ముచ్చట్లు మొదలు అయ్యాయి. ఉత్తరాదిన థియేటర్ల ఆంక్షలు కొనసాగుతున్నాయి. అయినా ఇప్పటికే 300 కోట్ల ను దక్కించుకున్నాడు కనుక పుష్పకు వచ్చిన నష్టం ఏమీ లేదు. ఇప్పుడు పుష్ప గురించి ఇంట్రెస్టింగ్ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.అదేంటీ అంటే... పుష్ప సినిమా 2021 లో విడుదల అయిన సినిమాల్లో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచింది. కేవలం తెలుగు లోనో లేదా సౌత్ లోనో కాదు.. దేశ వ్యాప్తంగా అన్ని భాషల్లో విడుదల అయిన సినిమాల్లో పుష్ప నెం.1 గా నిలిచిందట. మొన్నటి వరకు బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్ నటించిన సూర్యవంశీ సినిమా నెం.1 గా నిలిచింది. ఇటీవలే 300 కోట్లకు పైగా వసూళు దక్కించుకుని ఇప్పుడు సూర్యవంశీనే పుష్ప రాజ్ కొట్టేశాడు. ముగ్గురు స్టార్ హీరోలు నటించిన బాలీవుడ్ సినిమా ను చాలా ఈజీగా మన తెలుగు సినిమా కొట్టడం అంటే మామూలు విషయం కాదు. ఉత్తరాదిన ఏమాత్రం పబ్లిసిటీ చేయకుండానే 50 కోట్ల వసూళ్లను పుష్ప దక్కించుకున్నాడు.తెలుగు రాష్ట్రాలతో పాటు కేరళ.. తమిళనాడు.. బెంగళూరు ఇలా అన్ని చోట్ల కూడా భారీగా వసూళు నమోదు చేసిన పుష్ప విడుదల అయిన రెండు వారాల తర్వాత కూడా హౌస్ ఫుల్ కలెక్షన్స్ ను దక్కించుకుంటుంది. తాజాగా కొత్త సంవత్సరం కానుకగా జనాలు పుష్ప నే ఎక్కువ చూశారు. 2021 లో దేశ వ్యాప్తంగా కరోనా వల్ల కాస్త తక్కువ సినిమాలు విడుదల అయ్యాయి. అందులో మన పుష్ప రాజ్ నెం.1 గా నిలిచాడు. సినిమా కు మిశ్రమ స్పందన వచ్చింది. వంద కోట్లు ఈ సినిమా రాబడితే చాలా గొప్ప విషయం అనుకున్నారు. ఉత్తరాదిన ఈ సినిమా మొదటి రోజు కనీసం 25 శాతం ఆక్యుపెన్సీ కూడా నమోదు అవ్వలేదు అంటూ ట్రోల్స్ నమోదు అయ్యాయి. కాని పుష్ప సినిమా మాత్రం అవన్నీ పక్కకు నెట్టి బాలీవుడ్ ప్రేక్షకులను అలరించి అక్కడ 50 కోట్లు మొత్తంగా 300 కోట్లకు పైగా రాబట్టి ఇంకా థియేటర్లలో కొనసాగుతోంది.సంక్రాంతి వరకు ఇదే జోరు కొనసాగే అవకాశాలు ఉన్నాయని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అదే కనుక నిజం అయితే మరో 50 కోట్ల వరకు సినిమా రాబట్టి మొత్తంగా 350 కోట్ల తో ఆల్ టైమ్ రికార్డును బ్రేక్ చేయడం.. బాహుబలి రికార్డును కూడా బ్రేక్ చేస్తుందేమో అంటూ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సుకుమార్ పుష్ప సినిమా చిత్రీకరణ సమయం నుండే అంచనాలు భారీగా ఉన్నాయి. రష్మిక మందన్న హీరోయిన్ గా నటించిన ఈ సినిమా లో కీలక పాత్రల్లో సునీల్.. ఫాహద్ ఫాజిల్.. అనసూయ కనిపించారు. సెకండ్ పార్ట్ ను ఫిబ్రవరి లో మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయంటున్నారు.

## రౌడీ బోయ్ తో 'కుచ్ కుచ్ హోతా హై' రీమేక్?



రౌడీ బోయ్ విజయ్ దేవరకొండ లైగర్ చిత్రంతో బాలీవుడ్ లో అడుగుపెడుతున్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియా బోయ్ గా ఇప్పటికే పలువురు అగ్ర హీరోయిన్ల మనసుల్లో నిండిపోయాడు. అతడి ఛామింగ్ లుక్.. ట్యాలెంట్ కి బాలీవుడ్ యువనాయికలు ఫిదా అయిపోతున్నారంటే అర్థం చేసుకోవాలి. విజయ్ ఓకే అనాలే కానీ అతడితో స్వయంవరం కోసం అరడజను మంది హాట్ బాలీవుడ్ హీరోయిన్స్ రెడీగా ఉన్నారు.లైగర్ స్టార్ గా ఇప్పుడు అతడి మేకోవర్ ఏ ఇతర బాలీవుడ్ స్టార్ కి తక్కువేమీ కాదు. ఇటీవల విడుదల చేసిన లైగర్ టీజర్ లో విజయ్ మ్యాన్లీ యాటిట్యూడ్ .. బాక్సర్ గా పంచ్ లకు పడిపోని గాళ్ లేనే లేదంటే అతిశయోక్తి కాదు. బాలీవుడ్ నాయికలు కృతి సనన్- కియారా అద్వానీ- సారా అలీ ఖాన్- జాన్వీ కపూర్- అనన్య పాండే సహా పలువురు భామలు విజయ్ తో సినిమాలు చేయాలని కలలు గంటున్నారు. అనన్య ఇప్పటికే లైగర్ తో తన డ్రీమ్ బోయ్ తో పని చేస్తోంది. జాన్వీ.. కియరా క్యూలోనే ఉన్నారు. తాజాగా సారా అలీఖాన్ మరోసారి విజయ్ సరసన నటించేందుకు ఆసక్తిని కనబరిచింది. అట్రాంగిరే విజయంతో దూసుకుపోతున్న సారాను ఒక ఇంటర్వ్యూలో కుచ్ కుచ్ హోతా హైని రీక్రియేట్ చేస్తే హీరోగా ఎవరు కావాలి? అని ప్రశ్నించగా..కరణ్ జోహార్ మళ్లీ కుచ్ కుచ్ హోతా హై సినిమా చేస్తే విజయ్ దేవరకొండ - జాన్వీ కపూర్ లతో కలిసి అందులో భాగం కావడానికి ఇష్టపడతానని సారా వెల్లడించింది. సారా- జాన్వి మంచి స్నేహితులు. కలిసి విహారయాత్రలకు వెళ్లడమే కాదు వృత్తిగత విషయాల్ని షేర్ చేసుకుంటారు. ఆ ఇద్దరికీ విజయ్ దేవరకొండ ఫేవరెట్ హీరో. తాను ఇప్పుడే కరణ్ జోహార్ కి కాల్ చేసి కోరితే.. కుచ్ కుచ్ హోతా హైని పునఃసృష్టి చేయడానికి ముగ్గురూ ఖచ్చితంగా అంగీకరిస్తారని సారా పేర్కొంది.కెరీర్ పరంగా సారా.. విజయ్ ఎవరికి వారు బిజీ బిజీ. లైగర్ రిలీజ్ తర్వాతా విజయ్ దేవరకొండకు పెద్ద లైనప్ ఉంది. సుకుమార్ తోనూ అతడు సినిమా చేయాల్సి ఉంది. సారా అలీఖాన్ సైతం బాలీవుడ్ లో ఊపిరాడనంత భారీ షెడ్యూల్ తో బిజీగా ఉంది. విజయ్ తో తాను కోరుకున్న సినిమాని పూరీనే క్రియేట్ చేస్తారేమో చూడాలి.

## మెగాస్టార్ యాక్షన్ కి కట్ చెప్పాలంటే కష్టమే!



చిరంజీవి హీరోగా ఒక సినిమా చేసే అవకాశం కోసం ఎంతోమంది దర్శకులు ఎదురుచూస్తుంటారు. ప్రతిభతో పాటు అదృష్టం కూడా తోడైనవారికే ఆయనతో సినిమా చేసే అవకాశం లభిస్తుందని ఇండస్ట్రీలో చెప్పుకుంటూ ఉంటారు. అలాంటి అవకాశాన్ని అందుకోవడం కోసం టాలీవుడ్ లోని దర్శకులంతా వేయికళ్లతో ఎదురుచూస్తుంటే తమిళ దర్శకుడు మోహన్ రాజాకి మాత్రం అలాంటి అరుదైన అవకాశం లభించింది. మెగాస్టార్ హీరోగా ఆయన 'గాడ్ ఫాదర్' సినిమాను రూపొందిస్తున్నాడు. మలయాళంలో భారీ విజయాన్ని నమోదు చేసిన 'లూసిఫర్'కి ఇది రీమేక్.మలయాళంలో మోహన్ లాల్ చేసిన ఈ సినిమాకి మంచి వసూళ్లతో పాటు ప్రశంసలు కూడా దక్కాయి. ఇది ఆయన వయసుకి .. క్రేజ్ కి తగిన పాత్ర. అందువల్లనే ఈ కథను రీమేక్ చేయడానికి చిరంజీవి ఆసక్తిని కనబరిచారు. మోహన్ రాజా అయితే ఈ తరహా కథలను బాగా హ్యాండిల్ చేస్తాడనే ఉద్దేశంతో ఆయనను పిలిచి మరీ అవకాశం ఇచ్చారు. మోహన్ రాజాకి దర్శకుడిగా మంచి అనుభవం ఉంది. 'హనుమాన్ జంక్షన్' సినిమాతో చాలా కాలం క్రితమే ఆయన తెలుగు తెరకి దర్శకుడిగా పరిచయమయ్యాడు. 'తనీ ఒరువన్' సినిమాతో మెగాస్టార్ కళ్లలో పడ్డాడు.ఇటీవలే చిరంజీవిని తీసుకుని సెట్స్ పైకి వెళ్లిన మోహన్ రాజా .. పెర్ఫెక్ట్ ప్లానింగ్ తో చకచకా షూటింగును కానిచ్చేస్తున్నాడు. తాజా ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ .. 'లూసిఫర్' మూల కథను తీసుకున్నాము .. చిరంజీవి క్రేజ్ కి తగినట్టుగా మార్పులు చేశాము. అలాగే నేటివిటీని కూడా దృష్టిలో పెట్టుకుని ముందుకు వెళుతున్నాము. ముందుగా చిరంజీవిగారికి సంబంధించిన పోర్షన్ పైనే దృష్టి పెట్టాము. ఇంతవరకూ 45 రోజుల పాటు జరిగిన చిత్రీకరణతో 45 శాతం షూటింగును పూర్తి చేశాము. 2 యాక్షన్ ఎపిసోడ్స్ చాలా బాగా వచ్చాయి.ఈ నెల అంతా కూడా షూటింగు పెట్టుకున్నాము. ముందుగా ప్లాన్ చేసుకున్నట్టుగానే కీలకమైన సన్నివేశాల చిత్రీకరణ జరుగుతుంది. వచ్చేనెలలో క్లైమాక్స్ తో పాటు 2 పాటల చిత్రీకరణ ఉంటుంది. దాంతో ఈ సినిమా షూటింగు పార్టు అంతా కూడా పూర్తవుతుంది. ఇక చిరంజీవిగారి యాక్షన్ ను ప్రత్యక్షంగా చూడటం ఇదే మొదటిసారి. ఆయన యాక్ట్ చేస్తుంటే ఒక్కోసారి కట్ చెప్పడం మరిచిపోయి అలా చూస్తుండిపోతున్నాను. ఆయనతో ఒక్కో రోజు ఒక్కో జ్ఞాపకంగా మారిపోతోంది. ఆయనతో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం. మెగా అభిమానుల అంచనాలనకి తగినట్టుగా ఈ సినిమా ఉంటుంది" అని చెప్పుకొచ్చాడు. తమన్ సంగీతాన్ని సమకూర్చుతున్న ఈ సినిమాలో నయనతార కీలకమైన పాత్రను పోషిస్తున్న సంగతి తెలిసిందే.

## అందమైన లోకేషన్స్ లో కల పాట ఆకట్టుకుంటోంది గా!




మనిషి జీవితంలో ఎన్ని టెన్షన్లు ఉన్న మన మనసుకు సంతోషాన్ని కలిగించేది ఒక అందమైన కల మరి ఆ అందమైన కలలకు మధురమైన సంగీతం కలిస్తే అది మధురమైన కల అవుతుంది.కె ఎమ్ ఆర్ కార్ప్ సమర్పణలో ప్లే బాక్ ఎంటర్టైన్మెంట్స్ ప్రొడక్షన్స్ పతకం పై యెస్ హీన ప్రధాన పాత్రలో శేషు కె ఎమ్ ఆర్ స్వర పరిచిన మధురమైన పాట కల. భార్గవ్ రావడ కెమెరా పనితనం కలకి మరింత అందాన్ని తెచ్చింది అని చెప్పాలి.గోవా మరియు హైదరాబాద్ లోని అందమైన లొకేషన్స్ లో చిత్రీకరించిన ఈ పాట ఇప్పుడు సోషల్ మీడియా, యూట్యూబ్ లో హల్ చల్ చేస్తుంది. ఈ అందమైన కల ని మరింత అందమైన కాన్సెప్ట్ తో తెరకెక్కించిన దర్శకుడు శేషు కె ఎమ్ ఆర్. ఈ పాటను మీరు చూసి ఆనందించండి.నటి ఎస్ హీనా ఈ పాటలో నటించగా, లిరిక్స్ కవి సిద్ధార్థ అందించడం జరిగింది. ఈ పాటకు ఎడిటింగ్ మరియు వి ఎఫ్ ఎక్స్ సూర్య రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాజ్ కుమార్ రెడ్డి, సంగీతం, కాన్సెప్ట్ మరియు దర్శకత్వం శేషు కె ఎమ్ ఆర్ లుగా వ్యవహరించారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్
BUSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com